తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
ఆదివారం 16.02.2025 | సంపుటి : 11 సంచిక : 216 | పేజీలు : 12 వెల: రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV

# బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు

## దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న సర్వే

- ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా అమలు చేస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

## కుల గణనకు చట్టబద్ధత



న్యూఢిల్లీ(జనంసాక్షి) తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

## ప్రధానిని కించపరచలేదు

### ఆయన పుట్టుకతో బీసీ కాదన్నాను
### మోదీని వ్యక్తిగతంగా అనలేదు:సీఎం రేవంత్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని మోదీని వ్యక్తిగతంగా నేను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కుల గణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు

మిగతా 2లో..



## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్పటికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా

మిగతా 2లో..



## యూఎస్ మిలిటరీలో ట్రాన్స్‌జెండర్లపై నిషేధం

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే.. మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ దేశ మిలిటరీ విభాగంలో

మిగతా 2లో..

# ప్రాజెక్టుల ఆలస్యం సహించను

## ఎస్ఎల్‌బీసీ, డిండి, పాలమూరు రంగారెడ్డి పనుల్లో వేగం పెంచండి

- నీటిపారుదల రంగం పారదర్శకంగా ఉండాలి
- ప్రాజెక్ట్‌లపై పర్యవేక్షణ పెంచాలి
- రాజస్థాన్‌లో జరిగే సమావేశానికి సమగ్ర నివేదిక రూపొందించాలి
- తెలంగాణా రాష్ట్రంలో నీటి నిల్వల పెంపుపై ప్రత్యేక దృష్టి : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ నీటిపారుదల శాఖా పారదర్శకంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల శాఖాధికారులకు సూచించారునిర్దేశించిన పనులలో ఆలసత్వం చూపిస్తే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను సున్నితంగా విమర్శించారు ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల మంత్రుల సదస్సుతో పాటు ఉమ్మడి

మిగతా 2లో..



## కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి సవాల్
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు
- రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి



2లో

# కాలుష్య రహితనగరంగా ఫ్యూచర్‌సిటీ

## నెట్‌జీరో సిటీగా నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్(జనంసాక్షి): ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. నగర మౌలిక సదు పాయాలను పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుంద రీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలం గాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉందన్నారు.

## ఎన్నికలకోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి

- ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేకదృష్టి పెట్టండి
- శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- డిజిటల్ భూ సర్వేకు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష
- సమావేశానికి హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనటువంటి ఉమ్మడి మహబూబ్నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హౌజింగ్ అధికారులకు సూచించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, ఐడిపిఆర్ ఉన్నత

మిగతా 2లో..



# ఏఐపై మోదీవి మాటల కోటలే..

## కృత్రిమమేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రధాని నరేంద్ర మోదీ కృత్రిమ మేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. డ్రోన్ టెక్నాలజీని వివరిస్తూ ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా కొత్త సాంకేతికతను రూపొందించడానికి మనకు బలమైన పునాది కావాలని ఆయన పేర్కొన్నారు.'డ్రోన్‌లు యుద్ధరంగంలో విప్లవాత్మక మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికలు జత చేయడంతో యుద్ధభూమిలో కమ్యూనికేట్ అవుతున్నాయి. అయితే, ఇది కేవలం ఒక సాంకేతికత కాదు. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ ఈ విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారు. ఆయన ఏఐపై టెలీప్రాంప్టర్‌లో ప్రసంగాలు చేసుకుం టూ ఉంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. సాంకేతికతను రూపొందించడానికి మనకు ఒక బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు' అని రాహుల్ విమర్శించారు. ఇక, డ్రోన్ ఉత్పత్తిలో చైనా పురోగతిని ఉదాహరణగా చూపుతూ.. భారత్‌కు స్పష్టమైన వ్యూహం అవసరమని రాహుల్ నొక్కి చెప్పారు. మన దేశంలో అపారమైన ప్రతిభ కలిగిన ఇంజినీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకే తికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతు న్నామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు దేశాన్ని ముందుకు నడిపేందుకు ధృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమన్నారు. ఇదిలాఉండగా.. ఇటీవల ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన మోదీ.. ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి అధ్యక్షత వహించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఏఐ తో ఉద్యోగాలు పోతాయన్న

మిగతా 2లో..



## కులగణనలో పాల్గొనని వారికి మరో అవకాశం

### ఈనెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చన్న ప్రభుత్వం
### ఫోన్ చేస్తే ఎన్యుమరేటర్లే ఇంటికొస్తారని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో కులగణన సర్వేలో పాల్గొ నని వారి వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈనెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చని సూచించింది. కులగణన వివరాల నమోదుకు టోల్‌ఫ్రీ నంబర్ 040-211 11111ను ఏర్పాటు చేసింది. ఎన్యుమరేటర్లు.. ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు.

మిగతా 2లో..

## కుంభమేళాను మరికొన్నిరోజులు పొడిగించండి



### రోజురోజుకూ భక్తులరాక పెరుగుతోంది:అఖిలేశ్

ప్రయాగ్‌రాజ్(జనంసాక్షి):మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్ల

మిగతా 2లో..

# మీరు కులగణన చేస్తే.. రాహుల్ కులం చెబుతారు

## బిజెపి విమర్శలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్



హైదరాబాద్(జనంసాక్షి):ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం

మిగతా 2లో..



## మరో ముగ్గురు బందీలు విడుదల

### రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించిన హమాస్

గాజా(జనంసాక్షి):గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో ముగ్గురు బందీలను విడుదల చేసి శనివారం హమాస్ రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. సాగుయ్ డెకెల్ చెన్ (36), అలెగ్జాండర్ ట్రుఫనోవ్ (29), యైర్ హార్న్(46)లను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తూ.. బందీల విడుదలను ఆలస్యం చేస్తున్నట్లు ఇటీవల హమాస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిని

మిగతా 2లో..

## అక్రమ వలసదారులు ఇంటికి..

### నేడు 119 మంది అమృత్‌సర్‌కు రాక

అమృత్‌సర్(జనంసాక్షి):అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం చేపట్టిన అమెరికా.. ఇటీవల కొంత మంది భారతీయులను వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే మరో రెండు విమానాల్లో మరింతమంది భారతీయులను స్వదేశానికి పంపేందుకు సిద్ధమైంది. వీటిలో తొలి విమానం 119 మందితో ఆదివారం అమృత్‌సర్‌లో దిగనుంది. అయితే, మరో విమానం ఎప్పుడు ల్యాండ్

మిగతా 2లో..

# కుంభమేళాకు వెళ్తుండగా విషాదం

## ఘోర రోడ్డు ప్రమాదంలో 10 మంది దుర్మరణం

### మీర్జాపుర్- ప్రయాగ్‌రాజ్ హైవేపై వెళ్తున్న బస్సును ఓ బొలెరో వాహనం



ప్రయాగ్‌రాజ్(జనంసాక్షి):యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మిర్జాపుర్– ప్రయాగ్‌రాజ్ హైవేపై వెళ్తున్న బస్సును ఓ బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. మహాకుంభమేళాకు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బాకు చెందిన పలువురు ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ జీపు మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌కు చెందిన భక్తులను తీసుకెళ్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది మృతిచెందగా.. 19 మంది గాయపడ్డారు. మరణించినవారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారుగా గుర్తించారు. అర్ధరాత్రి ఈ

మిగతా 2లో..

# కేంద్రం ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

### సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి సవాల్

### మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

### రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు

### విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి వెల్లడి

**నల్లగొండ(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## అక్రమ వలసదారులు ఇంటికి..

అవుతుందనే దానిపై అస్పష్టత నెలకొంది.సీ-17 గ్లోబ్ మాస్టర్ 3 యూఎస్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో అక్రమ వలసదారులను తరలిస్తున్నారు. తొలి విమానంలో రానున్న 119 మంది భారత వలసదారుల్లో 67 మంది పంజాబ్‌కు చెందినవారు. మిగిలినవారు హరియాణా (33), గుజరాత్ (8), ఉత్తరప్రదేశ్ (3) గోవా (2), రాజస్థాన్ (2), మహారాష్ట్ర (2), జమ్మూకశ్మీర్ (1), హిమాచల్‌ప్రదేశ్ (1) వాసులు. అక్రమ వలసదారులందరినీ వారి స్వదేశాలకు తిరిగి పంపేవరకు ప్రతివారం బహిష్కరణ ప్రక్రియ కొనసాగుతుందని అధికార వర్గాలు తెలిపాయి.ఇక, ఇటీవల 104 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వాళ్ల చేతులకు సంకెళ్లు, కాళ్లకు గొలుసులు వేయడం వివాదాస్పదమైంది. ఈ పరిణామాల వేళ.. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ ఈ అంశంపై చర్చించారు. అనంతరం చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకొస్తామని ప్రకటించారు. ఒక దేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించిన వారికి అక్కడ నివసించే హక్కు ఉండదని, ఈ విధానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని పేర్కొన్నారు. యువత, పేదరికంలో ఉన్నవారికి డబ్బు, ఉద్యోగాల ఆశ చూపి అక్రమరవాణా కూపంలోకి లాగుతున్నారని మండిపడ్డారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాలన్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా అక్రమ వలసదారులను ఉద్దేశిస్తూ.. శ్వేతసౌధం ఓ ఆసక్తికరమైన పోస్టును పంచుకుంది. ఒక గ్రీటింగ్ కార్డులో 'గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి. వైలెట్‌లు నీలి రంగులో ఉంటాయి. చట్టవిరుద్ధంగా ఇక్కడికి వస్తే బహిష్కరిస్తాం' అంటూ అక్రమంగా రావాలనుకునే వారిని హెచ్చరించింది. ఈ గ్రీటింగ్ కార్డులో సీరియస్‌గా ఉన్న అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు సరిహద్దు చీఫ్ థామస్ హోమన్‌ల ఫొటోలు ఉన్నాయి.

### పది పరీక్షల నిర్వహణకు

# పటిష్ట భద్రత

### పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు

### 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యం పటిష్ఠంగానే ఉంది

### కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు.ప్రజాస్వామ్య భారత్‌లో ఉన్న తామంతా అద్భుతంగా జీవిస్తున్నామని.. ఓటింగ్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. దీనికి గుర్తుగా ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. ప్రజాస్వామ్య దిశపై ఆశావాదంతో జీవిస్తున్నామన్నారు. భారత ఎన్నికల ప్రక్రియపై తనకు విశ్వాసం ఉందని అన్నారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవని వివరించారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జైశంకర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యం కష్టాల్లో కూరుకుపోయిందా అని అడిగిన ప్రశ్నపై ప్రసంగించారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని ఓ సెనేటర్ అన్న మాటలకు జైశంకర్ బదులిస్తూ.. ప్రజాస్వామ్య భారత్ దాదాపు 800 మిలియన్ల మందికి పోషకాహార సహాయాన్ని అందిస్తోందని అన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థంగా పనిచేస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతాయనే విషయాన్ని తాను అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని అన్ని ప్రాంతాల్లో ఒకేవిధంగా పరిగణలోకి తీసుకోవద్దని సూచించారు.భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని జైశంకర్ అన్నారు.

# బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లు

భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

### ప్రధానిని కించపరచలేదు

గంట సేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి ..తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం.



## యూఎస్ మిలిటరీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం

ట్రాన్స్‌జెండర్‌ల నియామకాన్ని నిషేధించారు. ఈమేరకు అమెరికా సైన్యం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది.'ట్రాన్స్‌జెండర్‌లు సైన్యంలో చేరడాన్ని అమెరికా మిలిటరీ విభాగం నిషేధిస్తుంది. అదేవిధంగా సర్వీసులో ఉండగా లింగమార్పిడి విధానాలకు అనుమతించబోం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. అమెరికాకు సేవ చేయాలనుకునే జెండర్ డిస్ఫోరియా వ్యక్తులను మేం గౌరవిస్తాం. తమను తాము ట్రాన్స్‌జెండర్‌గా భావించే వారి నియామకాలను ఆపేస్తున్నాం. ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు లింగమార్పిడి చేయించుకోవడానికి సంబంధించిన వైద్య ప్రక్రియలను నిలిపివేస్తున్నాం' అని రాసుకొచ్చారు.ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సమయంలో కూడా ట్రాన్స్‌జెండర్లు సాయుధ దళాల్లో చేరకుండా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అప్పటికే మిలిటరీలో పనిచేస్తున్న వారిని కొనసాగించారు. ఇక, ప్రమాణస్వీకారానికి ముందు నిర్వహించిన ర్యాలీలో మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిలువరిస్తానని ట్రంప్ పేర్కొన్నారు

### కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి' అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు. ప్రధాని మోదీ బీసీ కాదని.. హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోదీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

### కులగణనలో పాల్గొనని వారికి మరో అవకాశం

ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. కులగణన సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదని అధికారులు లెక్కతేల్చారు.

# ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి

అధికారులతో 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐడపిఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఐపై మోదీవి మాటల కోటలే..

ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు.

### ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

### కుంభమేళాకు వెళ్తుండగా విషాదం

ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ ప్రమాదంపైగ్రాఢ్భాంతి వ్యక్తంచేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇక, ఇటీవల కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తున్న కొందరు తెలుగు యాత్రికులు రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో హైదరాబాద్‌లోని నాచారం వాసులు మృతి చెందారు.

### మరో ముగ్గురు బందీలు విడుదల

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సహా ఇజ్రాయెల్ తీవ్రంగా పరిగణించింది. ఈ వారాంతంలో తమ బందీలను విడుదల చేయకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ బెదిరింపులకు తలొగ్గిన మిలిటెంట్ సంస్థ బందీల విడుదలకు అంగీకరించింది. ఇక, దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 369 మంది పాలస్తీనియన్లను విడుదల చేసింది. ఖతర్, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో గత నెల ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా.. హమాస్ తమ చెరలోని 94 మంది బందీల్లో 33 మంది బందీలను విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనీయులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది.

# ప్రాజెక్టుల ఆలస్యం సహించను

నల్గొండ జిల్లాకు చెందిన ఎస్.ఎల్.బి.సి,డిండి లతో పాటు వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై శనివారం రోజున జలసౌధ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారునీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు ఆడిత్యా దాస్ నాథ్,ఇ. ఎన్.సి అనిల్ కుమార్ సి.ఇ లు కే. శ్రీనివాస్, అజయ్ కుమార్,రమేష్ బాబు,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గోఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ లో జరగనున్న జాతీయ స్థాయి నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో రాష్ట్రం నీటిపారుదల రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు,డిజిటల్ మానిటరింగ్ తో పాటు ఆధునిక నీటి నిర్వహణ పై అనుసరిస్తున్న విధానాలపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారుఅంతే కాకుంటా మైక్రో ఇరిగేషన్ అమలు తీరుపై జాతీయ స్థాయిలో గణాంకాలతో ప్రదర్శించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించలన్నారుప్రాజెక్ట్ లలో పూడిక తీత ఇతర రాష్ట్రాలకు మార్గదర్శనం అయ్యేలా దిశా-నిర్దేశం చేసునున్నట్లు ఆయన వెల్లడించారు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన నీటి పాలన విధానాలు, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టు విస్తరణ, ఇంకా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయడం వంటి అంశాలపై ప్రధానంగా ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో గరిష్ట ఆయకట్టును విస్తరించడంపై కట్టుబడి ఉందని ఆయనస్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడితో అధిక నీటి పారుదల ప్రయోజనాలను అందించగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించారు. మునుపటి ప్రభుత్వం అధిక ఖర్చు చేసినా పరిమిత ఫలితాలనే సాధించిందని ఆయన గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడం ద్వారా అదనంగా 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందని ఆయన వివరించారు. (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాల్వ), దిండీ, పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల, ఇంకా పలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కఠినమైన గడువులు విధించాలని, ఎందుకంటే ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీరు అందించడం సులభతరమౌతుందన్నారు. అదే విధంగా, నీటి పారుదల పనుల పర్యవేక్షణను మరింత మెరుగుపరచి, పారదర్శకత, సమర్థత పెంచాల్సిన అవసరం ఉందని, పనుల ఆలస్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లో నిర్వహించనున్న జాతీయ సదస్సు రాష్ట్రాల నీటి పారుదల మంత్రులను, కేంద్ర ప్రభుత్వ విధానకర్తలను, నీటి నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు ఈ సదస్సులో నీటి పాలనను బలోపేతం చేయడం, నీటి నిల్వలను మెరుగుపరచడం, నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచడం వంటి ముఖ్య అంశాలపై చర్చలు జరుగనున్నాయన్నారుతెలంగాణ ఈ సదస్సులో నీటి పారుదల రంగంలో తీసుకున్న సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, ఆధునిక నీటి నిర్వహణ విధానాలను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు సమావేశంలో తెలంగాణలో నీటి నిల్వలను పెంచడం గురించి ప్రత్యేక చర్చ జరిగింది. ఆనకట్టల సమర్థవంతమైన నిర్వహణ, నదుల అనుసంధానం, భూగర్భజల భద్రత విధానాలు భవిష్యత్తులో నీటి భద్రతను పెంచడంలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో ప్రధాన ఆనకట్టల వినియోగంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ తీరును వివరించే సమాచారాన్ని కూడా అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నీటి వినియోగ సామర్థ్యం గురించి మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు మైక్రో-ఇరిగేషన్ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన మైక్రో-ఇరిగేషన్ పద్ధతుల గణాంకాలను సేకరించి, వాటిని జాతీయ సదస్సులో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. అదనంగా, తెలంగాణ ప్రభుత్వం నదుల పరిరక్షణ, వరద మైదానాల నిర్వహణ, అవక్షేపణ నియంత్రణ లో తీసుకుంటున్న చర్యలను జాతీయ వేదికపై వివరించాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచే విధంగా వాటిని వివరించాలనీ ఆయన ఆదేశించారు. సదస్సు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను మంత్రి జారీ చేశారు. తెలంగాణ ప్రదర్శనను గణాంకాలతో, దృశ్యరూపాలతో, విజయవంతమైన కేస్ స్టడీలతో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర సహాయం, నిధుల పెంపుదలకు, రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులకు మరింత సహకారం పొందేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుందని ఆయన చెప్పారుతెలంగాణ ప్రభుత్వం తక్కువ వ్యయంతో గరిష్ట సాగునీటిని అందించడంపై దృష్టి సారిస్తూ, సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ నీటి పారుదల వ్యూహాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించేందుకు గొప్ప వేదిక కానున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కుంభమేళాను మరి కొన్నిరోజులు పొడిగించండి

మందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.



**CHANGE OF NAME**

I,**ANUSHA BAI** R/O H.NO:3-40,TETTEKUNTATHANDA,V)KUBYANAIKTHANDA, BURANPUR(POST),M)BOMRASPET,D)VIKARABAD,TELANGANA 509338,CHENGED MY NAME AS **VANKDOTH SUNITHA** S/O **VANKDOTH THULASIRAM.**

# ఊపందుకున్న మద్యం అమ్మకాలు

- డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈనెల 11 నుంచే అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు వల్ల ఏడాదికి రూ. 2వేల కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని. పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ డిగ్రీ కాలేజీలో డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు





- ప్యూర్ సంస్థ ద్వారా 20 ల్యాప్‌టాప్‌లు విరాళం
- విద్యార్థులతో యూత్ హబ్‌ల ఏర్పాటు
- డిజిటల్ రంగంలో అవకాశాలు అందుకోవాలి
- మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** డిజిటల్ లెర్నింగ్ విధానంలో పురోగతి సాధించేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ గారు అన్నారు. ప్రపంచాన్ని మారుస్తున్న డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఉద్యోగాలు కల్పించేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులతో మన జీవనశైలి మరింత ఆధునికంగా మారనుందని విద్యార్థులు ఈ దిశగా విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు. వర్గల్‌లో మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కొత్త డిజిటల్ ల్యాబ్ ను ఆయన శనివారం ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి మెరుగైన ఫలితాలు సాధించడానికి డిజిటల్ ల్యాబ్ లను ఉపయోగించాలని ఆయన సూచించారు. డిజిటల్ లెర్నింగ్ కోసం ప్యూర్ సంస్థ అందించిన సహాయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) సంస్థ సిఇవో డాక్టర్ శైలా తాల్లూరి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 ల్యాప్ టాప్ లను ఆమె కాలేజీకి అందించి, విద్యార్థులతో యూత్ హబ్ లను ఏర్పాటు చేశారు. ఈ హబ్‌లు విద్యార్థులకు సామాజిక, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు, అంతర్జాతీయ స్థాయిలో నెట్వర్కింగ్‌ను ప్రోత్సహించేందుకు సహాయపడతాయన్నారు. విద్యార్థులు వివిధ దేశాల యువతతో మమేకమై, విభిన్న దృక్పథాలను అవగాహన చేసుకోవడానికి , భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఈ హబ్‌లు తోడ్పడతాయని ఆమె ఆకాంక్షించారు. డిజిటల్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను గమనిస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు తమను అప్ డేట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంశీ నివాసాల్లో సోదాలు

- రాయదుర్గం పోలీసుల సహకారంతో తనిఖీలు





**అమరావతి / హైదరాబాద్, ఫిబ్రవరి15 (జనంసాక్షి) :** వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్‌కు రెండు దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 94 మంది నిందితులుగా ఉండగా ఇప్పటి వరకు ఏపీ సీఐడీ 40 మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ71గా వంశీ ఉన్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక టీం గాలిస్తోంది. అయితే వంశీని అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల కళ్లు గప్పి 40 నిమిషాల పాటు వంశీ హైడ్రామా ఆడారు. అదే సమయంలో వంశీ ఫోన్ కనపడకుండా పోయింది. నిన్న కూడా ఏపీ సీఐడీ పోలీసులు వంశీకి ఇంటికి వచ్చారు. ఏపీ సీఐడీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా వంశీ నివాసంలో సోదాలు చేశారు. వంశీ భార్య అందుబాటులో ఉండటంతో ఇంట్లో కొన్ని డాక్యుమెంట్లను పోలీసులు సేకరించారు. అలాగే వంశీ నివాసం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించారు. కాగా.. గన్నవరం టీడీపీ కార్యాలయం విధ్వంసం కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వల్లభనేని వంశీమోహన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన దృశ్యాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా జైలుకు తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు (ఈనెల 27 వరకు) రిమాండ్ ఖైదీగా వంశీ ఉండనున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

# కుల దురహంకారులపై చర్యలు తీసుకోవాలి

- ఆల్ ఇండియా కుల నిర్మూలన ఉద్యమం అఖిల భారత కన్వీనర్లు బందు మెష్రామ్, తుహిన్, ఎంకే దాసన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** కుల దురహంకారులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కుల నిర్మూలన ఉద్యమం అఖిల భారత కన్వీనర్లు బందు మెష్రామ్, తుహిన్, ఎంకే దాసన్ అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ మనువాద ఫాసిస్ట్ దాడితో పాటు తమిళనాడులో ఈ తరహా దారుణమైన మనువాద ఘటన చోటుచేసుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులానికి చెందిన అయ్యసామి బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్నాడని, తమిళనాడులోని శివగంగ జిల్లా మనమదురై సమీపంలోని మేళ పితవూర్ గ్రామంలో అతని మేనమామ భూమినాథన్ అతనికి 2023లో బుల్లెట్ బైక్‌ను బహుకరించాడని, కులోన్మాద హిందూ మతోన్మాద బెదిరింపులను పట్టించుకోకుండా నడుపుతున్న అయ్యసామి ఇంటిని గ్రామ ప్రాంతాల్లో నడపొద్దని బెదిరించారు. అయ్యస్వామి రోజూ బుల్లెట్ బండిని నడుపాడని, దీంతో కుల, మతోన్మాదుల అహం తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. ఈ విషయాన్ని అదే రోజు సమీపంలోని సిప్‌కాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ నెల 12న సాయంత్రం అయ్యసామి మళ్లీ ఇంటికి వచ్చినప్పుడు, కులోన్మాద, హిందూ మతోన్మాద వినోద్ కుమార్, ఆది ఈశ్వరన్, వల్లరసు అతనిపై హత్యాయత్న ఉద్దేశంతో దాడి చేశారు. "చేతులుంటే కదా వీధిలో బైక్ నడపగలవా? అని హెచ్చరించారు. మా ముందు బుల్లెట్ బైక్ ఎలా నడపగలవు?" వారు అతని కుటుంబాన్ని, కులాన్ని అసభ్యకరమైన మాటలతో దూషించారని, అతని రెండు చేతులను నరికివేశారు. అతన్ని శివగంగ ఆసుపత్రిలో చేర్చారని తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మధురై రాజాజీ ఆసుపత్రికి తరలించారని, ఫిర్యాదు చేస్తే ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడిన కుల దురహంకారులపై తగు చర్యలు తీసుకుని ఉంటే మళ్లీ ఈ దారుణం జరిగేది కాదని, ఆ సమయంలో సరైన చర్యలు తీసుకోని పోలీసులపై అట్రాసిటీ చట్టం కింద శివగంగై జిల్లా పోలీసు అధికారి, జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకుని బాధిత విద్యార్థి అయ్యసామికి సరైన వైద్య సహాయం అందించాలని, బాధిత దళిత విద్యార్థికి లేదా అతని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దారుణానికి గురైన షెడ్యూల్డ్ కుల విద్యార్థి, అతని కుటుంబానికి తగిన రక్షణ, సహాయం అందించాలని డిఎంకె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత విద్యార్థి అయ్యసామి చేతులు నరికిన కుల దురహంకారులపై శివగంగ జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, తమిళనాడులో రోజురోజుకు పెరిగిపోతున్న దళితులు, గిరిజనులపై దాడులను అరికట్టేందుకు తమిళనాడు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా?
- బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
- మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. "మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు"అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. '1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు' అని ప్రశ్నించారు.

## ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి15 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ఆ తర్వాత అష్టాక్షరీ మంత్రజపంతో పాటు ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సేవాకాలం, శాత్తుముఱై తర్వాత భక్తులందరికీ స్వామివారు తీర్థం అందజేశారు.

# కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు


- ప్రధాని మోదీ వర్గానికి.. కాదు.. ప్రజలందరినీ మనిషి
- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్



**సిద్దిపేట, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్ కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తప్పుల తడకగా మారిందని విమర్శించారు. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనం మైనార్టీలతో కూడిన బీసీ కుల జాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి..ఓట్ల కోసం పాకులడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటోందని విమర్శించారు. 20 మ్యాచ్ ఆడిన కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్‌కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడు సార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలా చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

- సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు ఏపీ సీఎం అభినందనలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబువెల్లడించారు.



## సింగరేణి కార్మికుల గుండెల్లో బలరాముడు

సింగరేణి సిఎండిగా భాధ్యతలు చేపట్టిన ఏడాదిలోనే ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం పదిఏండ్ల పాటు సింగరేణి కార్మికుల గుండెల్లో స్థానం సంపాదించారు, అనక తప్పదు. ఆయన లో ఉట్టిపడే మనిషి తనం పవర్ అది! నిరంతరం చిరుదర హాసంతో అయన ఎదుటి వారిని పలకరించే తీరు, ఆయనకు ఎస్సెట్!నిజానికి ఇంత ప్రేమ కార్మిక రంగంలో ఒక ఉన్నత అధికారిగా పంచడం బలరాం తోనే సాధ్యం అయ్యింది అనిపిస్తున్నది. ఆ విషయాన్ని కార్మికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు.ఇంతటి తక్కువ సమయం లో సింగరేణి కార్మికుల కు అయన అత్యంత ఆప్తుడు,హితుడు అయిపోయారు. సంస్థ ప్రయోజనాల తో పాటు, కార్మికుల సంక్షేమం కోసం, ఏమి చేయాలి, అనే ఎజెండా పట్టుకుని అయన అందరి అభిప్రాయాలను,తీసుకోవడం, అందుకు గంటల తరబడి సమయం కేటాయించడం, అభినందనీయం!

**గ్రాస్ రూట్ లెవల్ నుంచి ఏకం చేసి!**

గనిలో మజ్దూర్, ట్రామర్, సూపర్వైజర్, అధికారి, మొదలు గ్రాస్ రూట్ లెవల్ నుంచి, గని మేనేజర్, జిఎం దాకా అందరినీ ఒక చోట చేర్చి సమావేశాలు పెట్టడం, రక్షణ, ఉత్పత్తి, సంక్షేమం, అభివృద్ధి, లాభం, నష్టం, పర్యావరణ పరిరక్షణ ప్రదానంగా సంస్థను నడిపించడం, పైన సిఎండి బలరాం చేపట్టిన సమావేశాల నేపథ్యంలో చాలా విషయాలు కార్మికులు సీఎండీ దృష్టి తీసుకుని వచ్చారు. కార్మికులకు ఒక సింగరేణి అత్యున్నత, సిఎండి లెవల్ అధికారి తో ముఖాముఖి చర్చలు జరిపే అవకాశం కలిగింది. ఇలాంటి అవకాశం,నిజానికి ఒక ప్రభుత్వ రంగ సంస్థల్లో చాలా అరుదు అయిన విషయం గా పేర్కొనక తప్పదు! సిఎండి బలరాం ప్రతీ ఆలోచన వెనుక సంస్థ వృద్ధి, విస్తరణ, భవిష్యత్తు తరాల ఉపాధి, తద్వారా తెలంగాణ ప్రయోజనం ఉంటుంది, అంటే అతిశయోక్తి కాదు! సంస్థ లాభాలను బట్టి, విస్తరణ, అభివృద్ధి, కార్మికుల సంక్షేమం ముడి పడి ఉన్నది! అందుకే ఆ దిశన సిఎండి ముందుకు వెళుతున్నారు. విధినిర్వహణ లో ఎవరికి కూడా వెసలు బాట్లు ఉండవని, అవినీతి, అక్రమాలు, పైరవీలకు తావులేదు అని ఖరాఖండి గా చెప్పేస్తున్నారు! సింగరేణి గత ఏడాది కాలంగా మంచి గాడిమీద పడింది!2024-2025 ఆర్థిక సంవత్సరం ముగియ డానికి మరో 45 రోజులు మిగిలి ఉన్నాయి. మార్చ్ 31 తో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది.

**70 మిలియన్ టన్నుల లక్ష్యం!**

ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి లక్ష్యం 70 మిలియన్ టన్నులు ఉన్నది. లక్ష్య సాధనకు సమీపం లో సంస్థ ఉన్నది. ఈ సారి గతం కన్నా భారీగా ఒక మంచి, పట్టు, చిత్తశుద్ధి, బలం ఉన్న, హర్ ఫన్ మే మౌలా, సిఎండి ఎన్.బలరాం నాయకత్వంలో సింగరేణి లాభాలు సాధించే దిశన దూసుకుని పోతున్నది. ఒక హ్యూమన్ టచ్ ఉన్న నిజాయితి గల అధికారి బలరాం రూపంలో లభించడం సింగరేణికి చాలా పెద్ద ఎస్సెట్ అనక తప్పదు!

**విస్తరణ మీద దృష్టి !**

సింగరేణి విస్తరణ మీదే ప్రస్తుతం సిఎండి ఎన్. బలరాం దృష్టి కేంద్రీకరించారు. సింగరేణి తీసుకున్న ఒడిశా లోని నైని బొగ్గు బ్లాక్ నుంచి త్వరలో ఉత్పత్తి రానుంది. అక్కడి బొగ్గు అక్కడే ఉపయోగపడే విధంగా ఒక పవర్ ప్లాంట్ తీసుకుని రానున్నారు.తెలంగాణ లోనూ కొత్త బొగ్గుబ్లాకుల కోసం కృషి జరుగుతున్నది. కొత్త బొగ్గు బ్లాకుల వల్ల సంస్థ మనుగడ సాధ్యం అనేది అందరికీ తెలియాలి!

**రాజకీయ జోక్యం వద్దు!**

సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలో రాజకీయ జోక్యం సంస్థ వృద్ధి, ప్రగతికి, పెద్ద అవరోధం అవుతుంది.అని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి! రాజకీయ జోక్యం వల్ల సంస్థలో క్రమశిక్షణ కూడా దెబ్బ తింటుంది.సంస్థ లక్ష్యాలు, దెబ్బతింటాయి! పురోగతికి అవరోధాలు ఏర్పడుతాయి! బంధు ప్రీతి పెరిగి నష్టం వాటిల్లుతుంది! చాలా సీరియస్ గా విషయం ను ప్రతీ ఒక్కరూ గుర్తిస్తే మంచిది!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

**నా చిరునామా...**

నన్ను కనుక్కోవటము
చాలా సులభము
నన్ను వెతకడము
అతి సరళము
ఎక్కడ అందముందో
అక్కడ నేనుంటా
ఎచోట ఆనందముందో
ఆచోట నేనగుపడుతుంటా
ఎచ్చోట సుభిక్షముందో
అచ్చోట నేకాపురముంటా
ఎందు సౌరభాలువీస్తున్నాయో
అందు నేతిరుగుతుంటా
ఏకాడ మాధుర్యమున్నదో
ఆకాడ నేతిష్టవేసియుంటా
ఏప్రాంతాన నవ్వులున్నాయో
ఆప్రాంతాన నేనివాసముంటా
ఎందెందు మంచితనమున్నదో
అందందు నేనడయాడుతుంటా
యత్ర మహిళలుబాగున్నారో
తత్ర నేబోధనలుచేస్తుంటా
ఎగ్గడ శాంతిసౌఖ్యాలుంటాయో
అగ్గడ నేపర్యవేక్షిస్తుంటా
ఏస్థానాన తెలుగుందో
ఆస్థానాన నేవెలుగుతుంటా
ఏడ
కవులుసత్కరింపబడుతున్నారో
ఆడ నేనుండిప్రోత్సహిస్తుంటా
ఎయ్యెడ
సాహిత్యమువర్ధిల్లుతుందో
అయ్యెడ నేజీవనంసాగిస్తుంటా

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

## "ట్రంప్" మొరటోడే



**ఎందుకంటే ' ట్రంప్' మొరటు 'మొగుడు' కనుక. ట్రంప్ బొత్తిగా మర్యాద తెలియని వ్యక్తి. అతడు స్వతహాగా వ్యాపారి. సహజంగా వ్యాపారస్తులు తమ కస్టమర్లతో చాలా వినయంగా, మర్యాద పూర్వకంగా మాట్లాడతారు. ఎందుకంటే ... వ్యాపారంలో "కస్టమరే దేవుడు" కనుక. కొన్నిసార్లు కస్టమర్ కు వస్తువుల నాణ్యత విషయంలో కానీ, ధర విషయంలో కానీ అనుమానం వచ్చినా, అతనికి కోపం వచ్చినా, కస్టమర్ ను సముదాయించడానికే వ్యాపారి ప్రయతిస్తాడు. వ్యాపారస్తుని మొఖంలో ఎప్పుడూ చిరునవ్వునే చూస్తాం.వ్యాపారంలో ఎంతో ఓపిక ,మాటల చాతుర్యం అవసరం. వ్యాపారి కూడా మానవమాత్రుడే.**

అతనికీ అందరికీ లాగే కోపతాపాలు, భావోద్వేగాలు ఉంటాయి. అయితే ఆ అవలక్షణాలను బయటకు కనిపించకుండా చక్కగా నటిస్తాడు. అతని లక్ష్యం ఎలాగైనా సరే, తన వస్తువులను కష్టమర్ కొనుక్కునేలాగా చూడటం.వ్యాపారి చాలా వినయంగా కస్టమర్ కోణం వైపుగా మాట్లాడుతూనే తన మాటల గారడీకి వినియోగ దారుడు పడిపోయేలా చేసి, తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ, లాభాలను పొందుతాడు.కొన్నిసార్లు ప్రస్తుత సమావేశంలో కస్టమర్ నుండి వ్యాపారికి లాభం రాకున్నా...అసంతృప్తి పొందడు. తన వస్తువులను కస్టమర్ కి ఇవ్వడానికే వ్యాపారి ముందుకు వస్తాడు. దీనికి కారణం భవిష్యత్తులో ఆ కస్టమర్, తిరిగి తన దుకాణానికే వచ్చి మరికొన్ని వస్తువులు దీర్ఘకాలం కొనేలా, చేసుకోవటమే వ్యాపారుల వ్యాపార రహస్యం. దక్షతగల ఏ వ్యాపారీ తన వ్యాపారంలో ఎప్పుడు నష్టపోడు. ఎలాగైనా సరే తన వస్తువులను కస్టమర్లకు అంటగట్టడం అనేదాన్ని ఒక కళగా వ్యాపారస్తుడు జీవితాంతం సాధన చేస్తూనే ఉంటాడు.కొందరికి జనమతహః ఈ లక్షణాలను పొందుతాడు.కానీ ట్రంప్ వ్యాపారి అయినప్పటికీ ఈ సున్నిత లక్షణాలు అబ్బలేదు.మాట కరువు. నడత అడ్డదిడ్డం. ట్రంప్,మోదీ ఇద్దరు గొప్ప మిత్రులుగా కౌగలించుకున్నారు. "మోదీ గొప్ప నాయకుడనీ, ఆయన అద్భుతంగా పనిచేస్తున్నారనీ, అందరూ అదే అనుకుంటున్నారని", పొగడారు.అందుకు మోదీ స్పందిస్తూ "నిత్యం దేశం గురించి ఆలోచించడమనే అద్భుతమైన నాయకత్వం లక్షణం ట్రంప్ కు ఉన్నదనీ, తాను కూడా అదే స్ఫూర్తితో వ్యవహరిస్తానని" మోదీ చెప్పుకున్నారు."మేం కలసికట్టుగా ఎవరినైనా జయిస్తాం, ఒకరినొకరు జయించాలని మాత్రం అనుకోవడం లేదని" ట్రంప్ చక్కని మాటన్నారు.ఇలా మీడియా ముందు దేశాధి నేతలు మధ్య ఈ పొగడ్తలు మామూలే.

పొగడ్తలంటే ఇష్టంలేనిదెవ్వరికి? ఇలా పరస్పరం పొగుడుకుంటూనే, ఎవరి ప్రయోజనాల కోసం వారు పాకులాడారు.

మొత్తానికి మోదీ అమెరికా వెళ్ళి సాధించింది ఏమీ లేదు. సహజంగా అంతర్జాతీయ సంబంధాలలో, ఒక దేశాధినేత మరొక దేశానికి వెళ్ళినప్పుడు, చర్చలు జరిగే అవకాశాలు ఉన్నప్పుడు, ఆదేశానికి వ్యతిరేకంగా ఆతిధ్యం ఇచ్చిన దేశ అధ్యక్షుడు గాని, ప్రధానమంత్రి గాని తక్షణం ఎదుటి వారి మనసును నొప్పించే పనిని ఎవరూ చేయరు. కనీసం ఆ దేశానికి వ్యతిరేకంగా ప్రకటనను కూడా ఎవరూ విడుదల చేయరు .కానీ, ట్రంప్ ఇలాంటి అంతర్జాతీయ మర్యాదలకు, గౌరవాలకు ఏమాత్రం విలువను ఇవ్వడు. ఆయన ప్రవర్తన ఎప్పుడు మొరటుగా ఉంటుంది. మాట దురుసుగా ఉంటుంది. మన ప్రధానమంత్రి మోడీ అమెరికాలో ఉండగానే, అమెరికాలో ఉంటున్న మన అక్రమ వలస దారులను వెంటనే ఇండియాకు రెండు మిలిటరీ కార్గో విమానాల్లో తిప్పి పంపడాన్ని మరోసారి కొనసాగించారు. అంటే మోడీ మాటకు విలువ లేనట్టే కదా! ఆయనను అవమానించినట్లే కదా!! పైగా మన భారతీయ అక్రమ వలస దారులను వెనక్కి పిలిపించుకుంటాము అని మోదీ అన్నప్పటికీ, తాను చేయదలుచు కున్నదేదో ట్రంప్ చేసి చూపించాడు. మోదీ ఇండియాకు తిరిగి వెళ్లిపోయేంతవరకైనా కనీసం ట్రంప్ ఓపిక పట్టలేక పోయాడు.

అదే ట్రంప్ మొరటు మార్క్ స్టైల్ అంటే.తాను అగ్ర రాజ్యాధి నేతను అనే పొగరు, ధీమా, ఆధిపత్యం ఆయన ప్రతి మాటల్లో, ప్రతి కదలికల్లో, ప్రతి చేష్టల్లో వద్దన్నా కనిపిస్తూనే ఉంటుంది.

వ్యాపార,వాణిజ్యాల విషయంలో భారత్ తమకు మిత్ర దేశమే అయినా "ప్రతీకారం టారిఫ్" విధించే తీరుతాం . "వెనుకకు తగ్గేదీలే" అని మోదీ సమక్షంలోనే మీడియాకు ట్రంప్ ప్రకటించటం ఒక అనాగరిక చర్య.

మోదీతో భేటీకి కాస్తంత ముందే "ప్రతీకార సుంకాల" ఫైల్‌పై సంతకం చేయటం,దాన్ని పత్రికలకు విడుదల చేయటం మర్యాద కాదు.

డోనాల్డ్ ట్రంప్ కోపాన్ని కాస్తంత తగ్గించేందుకు అమెరికా యాత్రకు ముందే మోదీ అమెరికా ఉత్పత్తులయిన హార్లీడేవిడ్సన్ బైకులూ, ఎలాన్ మస్క్ కార్లూ ఖరీదు తగ్గేట్టు చేసినా భారత్ సుంకాలమీద మాత్రం ట్రంప్ మోదీ సమక్షంలోనే వ్యంగ్యంగా, గట్టిగా మాట్లాడారు, ప్రత్యక్ష హెచ్చరికలే చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్యంలో అమెరికాకు వంద బిలియన్ డాలర్ల లోటు ఉన్నదని అంటున్న ట్రంప్ ఈ విషయంలో అమెరికన్లకు న్యాయం జరిగేలా చేస్తానని కూడా బాహాటంగానే స్పష్టం చేశారు.

ట్రంప్‌తో వ్యాపార సంప్రదింపుల వ్యవహారం అంత సులభం కాదనీ, ప్రపంచదేశాల నాయకులకూ సైతం అర్థం అయింది. అవికూడా నెమ్మదిగా ట్రంప్‌తో కాళ్ళ బేరానికి వస్తున్నాయి. ఇప్పుడు భారత్‌కు చైనాతో సరిహద్దుల్లో శత్రుత్వం పెరిగిన నేపథ్యంలో భారత్ కు అత్యాధునిక యుద్ధ విమానాల అవసరం కూడా పెరిగింది. ఎఫ్-35 యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ట్రంప్ ముందు మోదీ తల వంచకతప్పలేదు. అక్రమ వలసదారులను వెనక్కు తెచ్చు కోవడం, సుంకాల విషయంలో రాజీపడటం, యుద్ధవిమానాలతో సహా అతిఖరీదైన ఆయుధసామగ్రిని కొనుగోలు చేయడం, డ్రిల్ బేబీ డ్రిల్ అంటూ చమురు తోడిపోస్తున్న అమెరికానుంచి భారీగా ఇంధనాన్ని కొనుగోలుచేయడానికి సంసిద్ధత ప్రకటించటం మొదలైన చర్యలు కచ్చితంగా అగ్ర రాజ్య అధిపతి ట్రంప్ అధికారం ముందు మోదీ తలవంచక తప్పలేదు. నిన్నటి వరకు నాటో కూటమి సభ్య దేశాలైన యూరప్ దేశాలను సైతం అమెరికా కోసం లక్ష్యపెట్టని ట్రంప్, మోదీ ఎంత మంచి స్నేహితుడైనా అమెరికా వ్యాపార ప్రయోజనాల ముందు ఈ రాజకీయ స్నేహ సంబంధాలు నిలుస్తాయా!!.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## ఉచితాలకు ఇకనైనా బ్రేకుపడేనా ?

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే సంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12 నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పనిచేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా... పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసు కోవాలి. వీటివల న అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీంకోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం.

**సుప్రీంకోర్టు ఆదేశాలు :**

యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జూలై 2013న గౌరవ సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలును తెలిపింది."ఎన్నికల మ్యానిపెస్టోలోని వాగ్దానాలను ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని, ఎన్నికల ప్రక్రియ యొక్క స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు



రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీచేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని గౌరవ సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశ్యం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని " సుప్రీంకోర్టు తెలిపింది.

**ఎన్నికల సంఘం సూచనలు :**

గౌరవ సుప్రీం కోర్టు యొక్క ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8 వ భాగంలో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరుల కోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ యొక్క స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించు కోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మ్యానిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్య మయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాలవ్య వధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధానాలు పొందుపర్చినట్టు డిక్లరేషన్ సైతం మేనిఫెస్టోతో పాటు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎన్నికల కమీషన్ తెలిపింది. ఇంకా రాజకీయపార్టీల ఎన్నికల మేనిఫెస్టోలను భవిష్యత్ అవసరాల కోసం ఎన్నికల సంఘం భద్రపరుస్తుందని 2016 డిసెంబర్ 27న ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులలో తెలిపింది.

కింజరాపు అమరావతి
82472 86357

## ర్యాగింగ్ రక్కసిని రెక్కపట్టి పక్కకు నెట్టేయ్యాలి

కేరళలోని కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులపై సీనియర్లు ర్యాగింగ్ చేసారు. హాస్టల్ గదుల్లో వివస్త్రలను చేసి, ప్రైవేట్ భాగాలపై గాయాలు కలిగించడానికి డంబెల్స్ ఉపయోగించి తీవ్రమైన శారీరక వేధింపులకు గురిచేసి క్రూరంగా హింసించారు. ఈ విషయం విన్న ప్రజలందరూ ఒక్కసారి తుళ్ళిపడ్డారు.

**ర్యాగింగ్ - రూపాలు:**

కొత్తగా కాలేజీలో చేరిన విద్యార్థులతో స్నేహాన్ని బలపరుచుకునే విధానాన్ని మరచి సాటి విద్యార్థులను హింసకు గురిచేసి వాటిని చూసి పాశవిక ఆనందాన్ని పొందుతూ ఒక్కోసారి సాటి విద్యార్థులను చావు దాకా తీసుకెళుతున్నారు అక్కడి సీనియర్లు. ర్యాగింగ్ వందలాది మంది అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. వేలాది మంది తెలివైన విద్యార్థుల కెరీర్‌ను నాశనం చేసింది. విద్యా సంస్థల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా, శారీరకంగా వేధించడం లేదా అణచివేయడాన్ని ర్యాగింగ్ అంటారు. 'మాట్లాడడం లేదా వ్రాయడం ద్వారా ఇతర విద్యార్థులను ఆటపట్టించేలా ప్రవర్తించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం. క్రమశిక్షణా రాహిత్యంతో కూడిన ఏదైనా క్రమరహిత ప్రవర్తన. ' అని 1999లో విశ్వ జాగృతి కేసు విషయంలో సుప్రీం కోర్టు ర్యాగింగ్‌ను నిర్వచించింది. ఇది మానవ హక్కుల దుర్వినియోగానికి పరాకాష్ట. ర్యాగింగ్ అనేది శారీరక, మానసిక, లైంగిక వేధింపులతో సహా అనేక రూపాలలో ఉంటుంది.

**ర్యాగింగ్ ఒక రకమైన వివక్షే !**

ర్యాగింగ్ కూడా ఒక రకమైన వివక్షే ! రంగు, జాతి, మతం, కులం, లింగం, లైంగిక ధోరణి, భాషా గుర్తింపు, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం, ప్రాంతీయత ఆధారంగా మరొక విద్యార్థిపై చూపే వివక్ష ! దీనికి ఎక్కువ శాతంలో సామాన్యులు మాత్రమే అధికంగా బలవుతున్నారు. సామాజికంగా, ఆర్థికంగా హోదాలో ఉన్నవారి జోలికి ర్యాగింగ్ దరిచేరదు. ఎందుకంటే వాళ్లంటే భయం.

**తమిళనాడు మొదటిది:**

డెబ్బైవ దశకం చివరిలో ఒక ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత కేంద్ర ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మద్రాస్ విశ్వవిద్యాలయం అప్పటి వైస్ ఛాన్సలర్ కుమారుడు నవరసుపై అదే కళాశాలలో సీనియర్ విద్యార్థి జాన్ డేవిడ్ దాడి చేయడమే కాకుండా తన పాదరక్షలను విప్పి నాకమని బలవంతం చేశారు. అతను అలా చేయడానికి నిరాకరించడంతో అతన్ని హింసాత్మకంగా కొట్టి చంపారు. ఈ కేసు ఆధారంగా 1997లో తమిళనాడు రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని ఆమోదించింది.

**కట్టడికి కమిటీలు:**

ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వ జాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ను కోరింది. 'ప్రొఫెసర్ కెపియస్ ఉన్ని' ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ర్యాగింగ్‌పై చట్టాలు తీసుకురావాలని, అడ్మిషన్ రద్దు నుంచి లక్ష రూపాయల వరకు జరిమానాతోపాటు శిక్షలు విధించాలని పేర్కొన్నారు. వసతిగృహాల్లో వార్డెన్‌లు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను మూసేయ్యాలని కూడా సూచించారు. 2001లో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను నిషేధించింది. ర్యాగింగ్ సమస్యలను పర్యవేక్షించడానికి, పరిష్కరించడానికి విద్యా సంస్థలలో ప్రొక్టోరల్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తీవ్రమైన సంఘటనలు జరిగితే పోలీసులకు నివేదించాలని సిఫార్సు చేసింది. 2006లో సుప్రీం కోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సిబిఐ డైరెక్టర్ 'డాక్టర్ రాఘవన్' ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది. 2007 ఆర్.కె. రాఘవన్ కమిటీ నివేదిక ర్యాగింగ్‌ను మానసిక వ్యాధిగా అభివర్ణించింది. దాని నిషేధం, నివారణ చర్యల అమలు రెండింటినీ సిఫార్సు చేసింది. ర్యాగింగ్‌కు పాల్పడే వ్యక్తులపై తీసుకోగల చర్యలను, దీనిని అరికట్టడంలో విఫలమైన సంస్థలపై సాధ్యమయ్యే చర్యలను సూచించడం మొదలైన పలు కీలక అంశాలను స్పృశిస్తూ ర్యాగింగ్‌కు మానసిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సహా అనేక అంశాలు ఉన్నాయని, ఇది ఉన్నత విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. పాఠశాల దశ నుంచే మానవీయ విలువలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించ బడుతుందని పేర్కొంది. క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి యుజిసి ఉన్నత విద్యా సంస్థల్లో ర్యాగింగ్ ముప్పును అరికట్టడానికి కొన్ని నిబంధనలను 2009లో తీసుకువచ్చింది. ఈ నిబంధనలను అన్ని ఉన్నత విద్యా సంస్థలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. ర్యాగింగ్ చేసిన వారు దోషులుగా తేలితే వారిపై తీసుకోవలసిన చర్యలను సూచించింది. అవి తరగతులకు హాజరుకాకుండా సస్పెన్షన్లు చేయొచ్చని, స్కాలర్‌షిప్ లేదా ఫెలోషిప్, ఇతర ప్రయోజనాలను ఉపసంహరించుకోవచ్చని, పరీక్షలకు హాజరు కాకుండా డిబార్ చేయొచ్చని, పరీక్షల ఫలితాలను నిలిపేయొచ్చని, సంస్థ నుండి బహిష్కరణ తత్ఫలితంగా నిర్ణీత వ్యవధిలో ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయడం వంటివి ఉన్నాయి.

**తెలుగు రాష్ట్రాలలో నిషేధం:**


ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టింది. విద్యాసంస్థలు, కళాశాలు, విద్యను బోధించే ఏ సంస్థ అయినా, విద్యార్థి వసతిగృహం, ట్యుటోరియల్ కాలేజీ, రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాల వంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ జరపటం నేరంగా పేర్కొంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగిన లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకు లోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 50,000 రూపాయలవరకు జరిమానా విధింపబడతాయని తెలిపింది.

**సవాళ్లు:**

చట్టాలు ప్రధానంగా ర్యాగింగ్ మూల కారణాలు, ప్రవర్తనలను పరిష్కరించడం కంటే దానిని నిషేధించడంపై దృష్టి పెడుతున్నాయి. ఫలితంగా ర్యాగింగ్ సంఘటనలను నిరోధించడంలో విఫలమవుతున్నాయి. విద్యా సంస్థలు తమ ర్యాగింగ్ నిరోధక ప్రయత్నాలను 'ర్యాగింగ్ నిరోధక' నోటీసులను ప్రదర్శించడం, అండర్‌టేకింగ్‌లను పొందడం వంటి లాంఛనాలకే పరిమితం చేస్తున్నాయి. ఇవి ర్యాగింగ్‌ను సమర్థవంతంగా నిరోధించలేక పోతున్నాయి. యుజిసి 2009 నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ అధికారులు కఠినంగా అమలు చేయకపోవడం వల్ల క్యాంపస్ వాతావరణాలు అసురక్షితంగా మారుతున్నాయి.

**పరిష్కారాలు :**

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ర్యాగింగ్ గురించి అవగాహన కలిగించాలి. విద్యాలయాల్లో 'యాంటీ ర్యాగింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలి. సీనియర్లు, జూనియర్లకు వేరువేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. సున్నితమైన ప్రదేశాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. కళాశాలలో చేరినప్పుడే విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్కి సంబంధించి అఫడవిట్ తీసుకోవాలి. ర్యాగింగ్‌ను సమర్థవంతంగా అరికట్టే ప్రత్యక్ష చర్యను కళాశాలల్లో తీసుకోవాలి. హాస్టల్‌లో విద్యార్థుల కార్యకలా పాలపై వార్డెన్‌లు నిఘా ఉంచాలి. యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలి.



విద్యార్థులు కూడా యాంటీ ర్యాగింగ్ సెల్స్, హెల్ప్‌లైన్ నంబర్లు, కౌన్సెలింగ్ సెంటర్లు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలి.

**అందరి సహకారం అవసరం:**

ర్యాగింగ్ నియంత్రణకు విద్యార్థులు, విద్యా సంస్థల అధికారులు, తల్లిదండ్రులు, మనస్తత్వవేత్తలు, పౌరసమాజం, న్యాయ నిపుణులు, స్థానిక అధికారులు, రాజకీయ ప్రతినిధులు, సామాజిక సంస్థలు, మీడియా సమిష్టి కృషితో ర్యాగింగ్‌ను నిరోధించవచ్చు. దీన్ని అరికట్టడానికి చట్టాలు, విద్యా సంస్థల భాగస్వామ్యం, సమాజంలో నైతిక బాధ్యత అవస రం. ప్రతి విద్యార్థి సురక్షిత మైన వాతావరణంలో చదువుకునే హక్కును కాపాడ టం మనందరి కర్తవ్యం. ఈ విధంగా ర్యాగింగ్ రక్కసిని రెక్కపట్టి పక్కకు నెట్టేయ్యాలి.



జనక మోహన
రావు దుంగ
ఫోన్: 8247045230

# ఎట్టకేలకు జహీరాబాద్, బీదర్ రోడ్డుకు మహర్దశ






**• రూ:5.6 కోట్లతో చురుగ్గా కొనసాగుతున్న పనులు**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** అది నిజాం నవాబ్ ల కాలం నాటి రోడ్డు. హైదరాబాద్ నుండి జహీరాబాద్ మీదుగా బీదర్‌కు రాకపోకలు సాగించేందుకు శతాబ్దాల క్రితం నిర్మించిన రోడ్డు. ప్రతి గంటకు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఆర్‌అండ్బీ రోడ్డది. దాదాపుగా గత దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోలేక పోయింది. జహీరాబాద్ నుండి బీదర్ కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డుపై వందల సంఖ్యలో ఏర్పడ్డ గుంతలు అత్యంత ప్రమాదకరంగా మారింది. తరచూ.. జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాత పడగా.. మరో పదుల సంఖ్యలో తీవ్ర గాయాల పాలయ్యారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరాలుగా కనీస వర్మత్తులు చేపట్ట లేకపోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు అనునిత్యం భయం గుప్పెట్లో ప్రయాణం సాగించారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి నిధులను మంజూరు చేయడంతో.. "జహీరాబాద్ బీదర్ రోడ్డుకు మహర్శి" లభించింది. పక్షం రోజులుగా రోడ్డు మరమ్మతుల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

**రూ. 5.6 కోట్లతో 8 కి.మీ మేర రోడ్డు మరమ్మత్తులు...**

జహీరాబాద్ పట్టణం నుండి బీదర్, కర్ణాటక సరిహద్దు వరకు గల 20 కిలో మీటర్ల దూరం ఉండగా.. దాదాపు 8 కిలో మీటర్ల మేర రోడ్డుపై ఏర్పడ్డ ప్రమాదకర గుంతలకు మరమ్మతులు చేసేందుకు ఆర్‌ఆర్బి అధికారులు చర్యలు చేపట్టారు. గత పక్షం రోజులుగా మరమ్మత్తుల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. న్యాల్ కల్ మండల పరిధిలోని.. నారింజ ప్రాజెక్టు, ఖలీల్ పూర్, మెటల్ కుంట కూడలి, దర్గా సమీపాన, గణేష్ పుర చౌరస్తాల ఆవరణలో రోడ్డుపై ఏర్పడ్డ అత్యంత ప్రమాదకర గుంతలతో పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరగడంతో పలువురు అక్కడికక్కడే మృత్యువాత పడగా.. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకె కుటుంబానికి చెందిన నలుగురు, మరో కుటుంబానికి చెందిన ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే.

**నెల రోజుల్లో రోడ్డు మరమ్మత్తుల పనులు పూర్తి చేస్తాం : ఆర్ అండ్ బీ డీఈ శ్రీనివాస్ రెడ్డి**

రోడ్డు మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ:5.6 కోట్లను విడుదల చేసింది. 8 కిలో మీటర్ల మేర రోడ్డు చిద్రమై పెను ప్రమాదకరంగా మారింది. పక్షం రోజులుగా మరమ్మత్తుల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. మరో నెల రోజుల్లో పనులు పూర్తి చేస్తాం. రోడ్డు ప్రమాదాల నివారణకు దృష్టిసారిస్తాం. పనులు నాణ్యత ఉండేలా చర్యలు తీసుకుంటాం.

# మల్లాపురం తండాలో కోళ్ల ఫారం పరిశీలన



**అక్కంపల్లి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటన పట్ల ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రిజర్వాయర్ లో మృతి చెందిన కోళ్లు వేసిన సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెటర్నరీ, జలమండలి తరఫున మల్టీ డిసిప్లినరీ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, వీరితోపాటు, మూడవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను పంపించడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్ లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే కోళ్ల మృత దేహాలు, మృత కణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్,ఏ ఎస్పీ, దేవరకొండ ఆర్డీఓ, జలమండలి, పోలీస్ ,రెవెన్యూ ,ఇరిగేషన్,వెటర్నరీ అధికారులతో కలిసి అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పీఏ పల్లి మండలం అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో చనిపోయిన కోళ్లు వేశారని సమాచారం వచ్చిన వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, వెటర్నరీ, జలమండలి తరఫున సమగ్ర విచారణ జరిపించడం జరిగిందని, తమ విచారణలో 9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో విసిరి వేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఏఎస్పీ అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపి ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేశారని, రెవెన్యూ శాఖ తరఫున పబ్లిక్ న్యూసెన్స్ కింద, 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమకందిన సమాచారం మేరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్ లోని ల్యాబ్ కు కూడా నీటి శాంపిల్లను పంపిస్తున్నామని, రానున్న 10,15 రోజులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఇందుకోసం జలమండలి తరఫున ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని, శుక్రవారం నుండి డ్రోన్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, కెనాల్ రిజర్వాయర్, గేట్ ఏరియా, పంప్ ఏరియాలలో ఎలాంటి కోళ్ళ మృతదేహాలు కనిపించలేదని ఆమె తెలిపారు. కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి మూడు స్థాయిల్లో తాగునీటినీ ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు.

అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోడి మృతదేహాలు వేసిన వట్టిపట్ల చర్య దుస్సాహస చర్య అని ఆమె పేర్కొన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకుంటుందని, అలాంటి వ్యక్తులని వదిలే ప్రసక్తి లేదని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఎంతో మంది ప్రజలకు తాగునీరు అందించే నిర్మాణాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రానున్న పది రోజుల్లో చుట్టుపక్కలగ్రామాలలో పౌల్ట్రీ ఫామ్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లలో బతికున్న కోళ్లకు స్వాబ్ టెస్టుల తోపాటు వైరల్ కల్చర్ టెస్ట్ చేయిస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకించి వెటర్నరీ టీం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఏ ఎస్పి మౌనిక, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఇరిగేషన్ డి ఈ నాగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు, తదితరులు ఉన్నారు.

# పీఎంశ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపిక

**• పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో ఉండాలి**
**• పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి**
**• జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**




**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** పీఎంశ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని, ఎంపికైన పాఠశాలల్లో పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ ఐసీసీ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్, పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హెూలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు. జిల్లాలో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యతగా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలుగా చేర్చడం జరిగిందన్నారు. సర్వశిక్షాభియాన్, పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్, పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ వెంకటేశ్వర్లు, ఈఈపిఆర్ జగదీశ్, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్స్‌లో అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం

**• పాల్గొన్న నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ నగరి బీరప్ప**



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవాన్ని నిమ్స్ హాస్పిటల్లో ఘనంగా నిర్వహించారు. ఐసీసీడీ సం దర్భంగా, నిమ్స్ లోని మెడికల్ ఆంకాలజీ విభాగం ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్(ఐఏపీ)తో కలిసి, పీడియాట్రిక్ ఆంకాలజీలో పీడియాట్రిషియ న్లు, వర్ధమాన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులను సిద్ధం చేయడం లక్ష్యంగా ఒక సింపోజియం నిర్వహించా రు.సాధారణ బాల్య క్యాన్సర్లను ఎప్పుడు అనుమానించాలి, ఎలా సంప్రదించాలి అనే దానిపై సింపోజియం హైలైట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ భీరప్ప, నిమ్స్ సూపరింటెం డెంట్ డాక్టర్ శాంత్వీర్ జి.అప్పిన్, నిమ్స్ ఎగ్జిక్యూ టివ్ రిజిస్ట్రార్ డాక్టర్ జివిఎల్ఎన్.చారి ప్రారంభిం చారు. నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో ఐఏపీ ట్విన్ సిటీ స్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్ కుమార్, నిలో ఫర్ హాస్పిటల్ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ విజయ్ కుమార్ (పాట్స్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు), మెడికల్ ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ సదాశివుడు గుండేటి ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంస్థల(ప్రభుత్వ, ప్రైవేట్ బోధనా ఆసుపత్రులు) నుండి దాదాపు 100 మం ది ప్రముఖ ఫ్యాకల్టీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు హాజరయ్యారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, బాల్య క్యా న్సర్‌ల సమగ్ర నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలలో విజయవంతమైన శస్త్రచికిత్సలు చేయడం ద్వారా తన జ్ఞాపకాలను పంచుకున్నారు. తెలం గాణ ప్రజలకు సమగ్ర పీడియాట్రిక్స్ సంరక్షణను అందించడానికి నిమ్స్ లో పీడియాట్రిక్ ఆంకాల జీతో సహా పీడియాట్రిక్ సబ్ స్పెషాలిటీలను ప్రారం భిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు. భారత దేశంలో బాల్య క్యాన్సర్ గణాంకాలను డాక్టర్ సదా శివుడు గుండేటి అందించారు. ఆయన మన రాష్ట్రంలో బాల్య క్యాన్సర్ సంరక్షణను మెరుగుప రచడానికి సవాళ్లు, పరిష్కారాలను హైలైట్ చేశా రు.

## చేనేత సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి కాలం పొడగింపు

**• జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య**

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** చేనేత సహకార సంఘాల యొక్క పర్సన్ ఇంచార్జ్ కమిటీల పదవి కాలం మరో 6 నెలలు పొడిగించినట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పి.గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు అనధికార పర్సన్ ఇంచార్జిగా ఉన్నటువంటి చేనేత ,సిల్క్, ఉన్ని సహకార సంఘాలకు పదవీకాలం మరో ఆరు నెలలు అనగా 10, ఫిబ్రవరి 2025 నుండి 9,ఆగస్టు 2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని ఆయన తెలిపారు.

మళ్లీ ఎన్నికలు జరిగే వరకు ఈ కమిటీలు తెలంగాణ సహకార సంఘం చట్టం 1964 ప్రకారం పని చేస్తాయని సూచించారు. జోగులాంబ గద్వాలలో 17 సంఘాలు వనపర్తి జిల్లాలో 9 సంఘాలు నాగర్ కర్నూల్ లో 4 సంఘాలు మొత్తం 30 చేనేత,సిల్క్,ఉన్ని సహకార సంఘాలు మరో 6 నెలలు పాటు పదవీకాలంలో ఉండనున్నట్లు ఆయన తెలియజేశారు.

# సీఆర్‌పీలు శ్రీనివాస్, రమేష్‌లకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి



**తూప్రాన్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సర్వ శిక్ష అభియాన్‌లో ఔట్సోర్సింగ్ విభాగంలో సిఆర్పిలుగా విధులు నిర్వహించి తిరుగు ప్రయాణంలో ప్రమాదంలో మరణించిన ఎర్ర శ్రీనివాస్,దేవసోత్ రమేష్ నాయక్‌ల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్రేషియా, ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఆర్పిల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్ర శ్రీనివాస్ రమేష్ నాయక్ లు కాంప్లెక్స్ లలో విధులు ముగించుకొని చేగుంట మండలం మండలంలోని ఎంఈఓ కార్యాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ట్రాలీ ఆటో బలంగా ఢీకొనడంతో సిఆర్పిలిద్దరూ మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం కై తూప్రాన్ సామాజిక ప్రభుత్వాసుపత్రికి శుక్రవారం రాత్రి తరలించారు. శనివారం ఉదయం రాష్ట్రవ్యాప్తంగా సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తున్న సంఘం రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతులు సీఆర్పీల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని మార్చురి ముందు బైఠాయించి,ధర్నా నిర్వహించారు. ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహిస్తూ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సిఆర్పిలకు ఇచ్చిన 25 లక్షల ఎక్స్ గ్రేషియా హామీని నిలబెట్టుకోవాలన్నారు. గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిర్వహించిన దీక్షలో భాగంగా మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు దీక్షల సమయంలో ధర్నా సమయం నుంచి ఎక్రేషియా అమలు చేస్తామని హామీని ఇచ్చారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన హామీని నెరవేరిస్తే,మృతులు ఎర్ర శ్రీనివాస్, దేవసోత్ రమేష్ లకు 25 లక్షల ఎక్రేషియా వర్తిస్తుందని పేర్కొన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీక్షా సమయంలో సిఆర్పి లకి ఇచ్చిన హామీని పక్కన పెట్టిందని విమర్శించారు.దీంతో సిఆర్పిలు శ్రీనివాస్, రమేష్‌ల కుటుంబాలు ఎక్రేషియా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం వారికి ఎక్రేషియా ఇస్తామని జిల్లా కలెక్టర్ గారి ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి,వారి కుటుంబాలకు అందించాలని ఉద్దేశ్యంతో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. సిఆర్పిలు రమేష్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. సిఆర్పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు పోస్టుమార్టం పూర్తయ్యాక శివాలయం తరలించే క్రమంలో తమ సమస్యను ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేయడంతో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి తూప్రాన్ రామాయంపేట సిఐ రంగకృష్ణ వెంకటరాజా గౌడ్ ఎస్సై శివానందం చైతన్య రెడ్డి నచ్చి చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ నాయకులు ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజీవతం జరిగి పోలీస్ సిబ్బందితో వారిని పక్కకు నెట్టేశారు అనంతరం రోడ్డుపై ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసు వారిని పక్కకు నెట్టేసి సుమారు 20 మందిని పోలీస్ ర్యాలీలో తీసుకెళ్లారు వెంటనే శవాలను బంధువులకు అప్పగించి వారి గ్రామాలకు తరలించారు వారి ఊర్లోకి తరలించారు. ప్రమాదవ విషయం తెలుసుకున్న ఎంఈఓ లు డీఈవో రాధా కిషన్ సందర్శించి మృతులకు న్యాయం జరిగేలా సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సిఆర్పిల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహదేవ్, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుకుల రమేష్, సురేందర్, పడాల రవి, పాష, బి.చందు, మహేందర్, రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మాచారి, రాష్ట్ర నాయకులు శ్రీధర్, కృష్ణ, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్ రెడ్డి ,రాజు,మహేశ్వరి,రజిత,సుజాత,శిరీష సందీప్, సత్యనారాయణ, నవీన్, ప్రతాప్, అమృత, రాజు, చేగుంట సిఆర్పిల సంఘం మండల నాయకులు సంతోష్ రెడ్డి, ప్రవీణ్, పి.రమేష్, వినోద, సయ్యాజి, శాంతికుమార్, నవీన, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైబిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ ప్రధానోత్సవం

**• రియల్టీ రంగంలో 40కి పైగా పురస్కారాలు అందజేత**



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ రెండో ఎడిషన్ హెచ్ఐసీసీ నోవాటెల్ వేదికగా అట్టహాసంగా జరిగింది. కార్యక్ర మంలో భాగంగా రియల్టీ సెక్టార్ లో విశేష సేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు పురస్కారాలను ఇచ్చారు.40కి పైగా అవార్డులను అందజేశారు.12 మందికి లెజెండ్ పురస్కారం దక్కింది. ఈ కార్యక్ర మంలో ప్రముఖ నటుడు, నిర్మాత, పొలిటీషియన్, ప్రముఖ నటుడు వ్యాపారవేత్త మురళీ మోహన్ తో పాటు అమీర్ ఖాన్ అలీ ఎమ్మెల్సీ, సి.శేఖర్ రెడ్డి నేషనల్ వైస్ ఛైర్మన్-ఐజీబీసీ-సీఐఐ, వి.రాజశేఖర్ రెడ్డి ప్రెసి డెంట్- క్రెడాయ్ హైదరాబాద్, విజయ్ వర్ధన్ రావు సీనియర్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, మహా సిమెంట్, వి.నరసింహా రెడ్డి డైరెక్టర్ వీరా ఆర్ఎంసీ, ఎం. రాజ్ గోపాల్ మేనేజింగ్ డైరెక్టర్ హై బిజ్ టీవీ, తెలుగు నౌ, డాక్టర్ జె.సంధ్యారాణి మేనే జింగ్ డైరెక్టర్ హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి లతో కలసి మురళి మోహన్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి హై బిజ్ టీవీ అవార్డులను ఇవ్వడం హర్షించదగ్గ విష యమని అన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు వెం చర్ కన్ స్ట్రక్షన్ లో, మౌలిక సదుపాయాల కల్ప నలో చాలా మార్పులొచ్చాయని చెప్పారు.

# కల్వకుంట్ల కవితకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే



**చిట్యాల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** ఖమ్మంలో జాగ్రుతి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మార్గ మధ్యలో చిట్యాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం లైన్ లో నిలబడే పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ వచ్చాయని, రాష్ట్రంలో ఎవరిని అడిగినా సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోతున్నారని, పచ్చని పంట పొలాలకి నీళ్లు ఇవ్వకుండా ఎండబెట్టేలా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆది మల్లయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, రామన్నపేట వలిగొండ ఏఎంసి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు,మర్ల రాంరెడ్డి,కోనేటి ఎల్లయ్య, యాకారి నరేందర్, ఆగు అశోక్,మరి జలంధర్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, బోలుగూరి సైదులు, జిట్టా శేఖర్,ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

# బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయరా..

- ఇసుక ట్రాక్టర్లు తిరగడంతోనే ఈ పరిస్థితి
- అధికారులు స్పందించకపోతే ధర్నా చేస్తాం



**మానవపాడు, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** మానవపాడు రోడ్డంటే గతంలో అందరూ హడిలిపోయేవారు. 2018లో బీటీ డబుల్ రోడ్డు నిర్మించారు. అయితే వేసిన రోడ్డు పూర్తిగా దెబ్బతిని గోతులు పడుతున్నాయి గ్రామస్తులు అన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఎర్రమట్టి కూడా నేటికీ సరిగ్గా వేయలేదు. దీంతో వాహన దారులు రాకపోకలు సాగించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఏ గుంతల్లో పడిపోతామో అనే భయాందోళనకు గురయ్య పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు శనివారం అగ్ర వ్యక్తం చేసారు. దెబ్బతిన్న బీటీ రోడ్డును వెనివెంటనే ప్యాచ్ వర్కులు చేసి మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ రోడ్డుపై ఇసుక వాహనాలు భారీగా తిరగడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 44వ జాతీయ రహదారి నుండి మానవపాడు మండల కేంద్రం గుండా ఈ దారి ఏర్పాటు అయింది. మానవపాడు గ్రామం నుండి రోజుకు వందల వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. నాలుగు మండలాల అధికారులు సైతం ఈ రోడ్డు గుండె రాకపోకలు సాగిస్తూనే ఉంటారని అయినా కూడా ఒక్క అధికారి కూడా స్పందించక లేకపోవడం ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే బీటీ రోడ్డుపై ధర్నా కూడా చేస్తామని హెచ్చరించారు.

## చేనేత పొదుపు పథకంలో అవకతవకలు జరగకుండా చూడాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** చేనేత పొదుపు పథకంలో అవకతవకలు జరగకుండా చూడాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ అన్నారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దేశంలో రైతు సంఘం తర్వాత చేనేత వర్గమే పెద్దది ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో దేశంలో, రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఎలాంటి ఉపాధి లేదు అన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ 2017లో జీవో ట్యాకింగ్ నేతనలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈ పథకము 2024లో సెప్టెంబర్ లో కాల పరిమితి ముగియగా ,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.కార్మికుడు జీవో ట్యాకింగ్ నంబర్ ఉన్న ప్రతి కార్మికుడు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని,గత ప్రభుత్వంలో ప్రతి కార్మికుని కుటుంబంలో ఈ పథకం ముగ్గురికి వర్తింపజేశారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబంలో ఇద్దరికే ఈ పథకం చెందే విధంగా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పాత పద్ధతిలో కొనసాగించి కుటుంబంలో ముగ్గురికి ఈ పథకం వర్తించేలా చూడాలన్నారు.నారాయణపేట జిల్లాలో ఉన్న కార్మికులకు జీవో ట్యాకింగ్ కలిగి ఉన్నా కార్మికులు కాకుండా మాస్టర్ వివర్స్ సంబంధించిన కుటుంబ సభ్యులను ఈ పొదుపు సంఘంలో చేరుస్తున్నారని కొంతమంది కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికంత జౌళి శాఖ దాసరి బాబు అసిస్టెంట్ డైరెక్టర్ దీనిపైన ప్రతి కార్మికునికి న్యాయం జరిగే విధంగా చూడాలనీ ప్రతి కార్మికుని అప్లికేషన్ తన ఆఫీసుకు అందించాలని అన్నారు.జీవో టాకింగ్ సంబంధించిన కార్మికుల అప్లికేషన్లు మధ్యవర్తులుగా వ్యవహరించి ప్రతి కార్మికుని నుండి200 నుంచి 300 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఇది సరైనది కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి దీనిపై దృష్టి పెట్టి అవకతవకలు జరగకుండా ప్రతి కార్మికుడికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే ఎస్ఎల్ఆర్



**నర్సాపూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దినోత్సవని పురస్కరించుకొని మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు, శనివారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 17 సోమవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని వృక్షోత్సవంలో నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటాలని ఆమె సూచించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చంద్రా గౌడ్, మన్సూర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్,భోగ శేఖర్, పంబల్ల బిక్షపతి, షేక్ హుస్సేన్,మొహమ్మద్, బాల్ రెడ్డి, రాంచెందర్,ఆంజనేయులు, నర్సింగ్ రావు, ఎల్లమయ్య,ప్రవీణ్ కుమార్,వావిలాల నర్సింలు,కిషోర్,వెంకటేష్ గౌడ్,వినయ్ ,సద్దు, విఠల్,మధుకర్ రెడ్డి,పూల అర్జున్, వీరేందర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి సిహెచ్‌సి, పీహెచ్‌సీలో సేవలు భేష్

- ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది
- సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని సిహెచ్సి, పీహెచ్సీ, ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు,రోగుల గదులు మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. సేవలుబాగున్నాయా, ఏం సమస్యలు ఉన్నాయి అని అడిగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారా అని గతంలో ఒకసారి తణికి చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని గుర్తు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్య అధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తున్నమన్నారు. సిబ్బంది హాజరు బాగుందన్నారు. స్వంత నూతన భవనానిన్ని మార్చి చివరి వరకు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నూతన భవనం త్వరలో ప్రారంభించుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి




**సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** ప్రస్తుతం జరిగే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన పూల రవీందర్ కి బీసీ ఉపాధ్యాయ ఉద్యోగ అంతా మద్దతు పలికి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపూర్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు ఎన్నికలను వ్యాపారంగా మయంగా మార్చి బీసీ ఎస్సీ ఎస్టీలను మైనార్టీలను అన్ని ఎన్నికల్లో అగ్రకుల నేతలే గెలుస్తున్నారని ఓట్లు బీసీల వైతే అయిదు శాతం లేని అగ్రకులాల ఎలా గెలుస్తాయని ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటిచెప్పుతూ అగ్రకుల ఆధిపత్య రాజకీయాలకు తేలదించాలని బీసీలకు ఆయన పిలుపునిచ్చారు.ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో 43 మంది రెడ్డి ఎమ్మెల్యేలు ఉన్నారని ఈ ఎన్నికల్లో మరొక రెడ్డిని గెలిపించి 44 మందిని చేయడం సరికాదని 60 శాతం ఉన్న బీసీలు కేవలం 19 మంది మాత్రమే ఉండాలని బీసీలను గెలిపించి చట్టసభల్లో బీసీల వానిని వినిపించేలా బీసీ సమాజం ఆలోచించాలని ఆయన అన్నారు.ఉపాధ్యాయ సంఘాలు మొత్తం అగ్రకుల అభ్యర్థులను ఈ ఎన్నికల్లో నిలబద్దారని బిసి తరపున ఒకే ఒక్క అభ్యర్థి పూల రవీందర్ ఎన్నికల బరిలో నిలిచారని పూల రవీందర్ గెలిపించడం ద్వారా బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగడంలేదని బడుగుల ఆత్మగౌరవానికి అధిపతి కులాల రాజకీయ అధికారానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలని ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపిస్తే వచ్చే 2028 రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోతుందని బిసి అభ్యర్థి పూల రవీందర్ గెలవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సిద్ధిస్తుందని భవిష్యత్తులో బీసీ నీతి ముఖ్యమంత్రి అవుతాడని ఆయన తెలిపారు త్వరలోనే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటించి బీసీ అభ్యర్థికి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ , బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ గౌడ్, నీళ్ల లింగస్వామి, బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల ఉపాధ్యక్షులు కొల్లూరు నవీన్, జాజుల భాస్కర్, యాదగిరి, ప్రవీణ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్

- విద్యా వ్యవస్థ పటిష్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి
- విద్యార్థులకు దుస్తులు, విద్యా ఉపకారణాల పంపిణీ



**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ చేసిన విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి, ప్రత్యేక గుర్తింపు వస్తుందని, జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురంలోనే నిర్మిస్తున్నామన్నారు. శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిలో నృత్యం చేసిన ఎమ్మెల్యే



**చిన్న శంకరంపేట్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొని సందడి చేశారు చిన్న శంకరంపేట్ మండలం కామారం తండాలో సేవాలాల్ జయంతి సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేసిందని అన్నారు గిరిజనులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ సత్యనారాయణ తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి గంగ నరేందర్ యువ నాయకులు మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ పార్కుకు రోడ్డు పరిశీలన



**శామీర్‌పేట, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ పార్కుకు గాను ప్రత్యామ్నాయ రోడ్డు కోసం భూసేకరణ నిమిత్తం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం శనివారం రోజు క్షేత్రస్థాయి భూపరి శీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరు మ్యాప్ లను పరిశీలించి మురాహరిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజయ్ వాటర్ ఫ్రంట్ ముందు నుండి రోడ్డుకై స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొనని వారికి మరోసారి అవకాశం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వారికి ఈనెల 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరొక అవకాశం టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ తో గూగుల్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని, ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 040211111111కు ఫోన్ చేయవచ్చు అని లేదా మండల పరిషత్, మున్సిపల్ ఆఫీసులో ఉన్న ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి నుండి ఈ నెల 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వే లో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 25 ఏళ్ల క్రితం వెళ్లి ఇప్పుడు తిరిగి వచ్చాడు..



**బొంరాస్‌పేట, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ పెద్ద కుమారుడు మహమ్మద్ గని బతుకుదెరువు కోసం 25 సంవత్సరాల క్రితం సౌదీ అరేబియా వెళ్ళాడు. కొడుకు తిరిగి రాకపోవడంతో ప్రతిరోజు కొడుకును తలుచుకుంటూ బాధపడుతూ ఉండేవారు. కొడుకు జీవించి ఉన్నాడో లేదోనని అడియాశలతో కాలం వెల్లదీస్తున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు మహమ్మద్ గనిని శనివారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో చూసి కుటుంబ సభ్యులు పట్టరాని సంతోషంతో మునిగిపోయారు. అనంతరం నేరుగా స్వగ్రామానికి వచ్చి పలువురు గ్రామస్తులను పలకరించాడు.

## గ్రంథాలయ సంస్థకు దాతల తోడ్పాటు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా గ్రంథాలయా సంస్థకు 4 లక్షల రూపాయల విలువగల అర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఉచితంగా ఏర్పాటుచేసిన అమెరికా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సీయేటెల్ దాతలు తులసిరాం బాలే, వినోద్ నాగుల, సుమంత్ రెడ్డి బర్ల, రవీందర్ రెడ్డి పందిరి, అజయ్ రెడ్డి చిగుదురా, శ్రీనివాస్ రెడ్డి బండారపు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డికి, అమెరికాకు చెందిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నారైలు సాధ్యమైనంతవరకు తమ పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని కోరారు. మీరు అందించే సేవలతో గ్రంథాలయ సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు తాగునీటి సమస్య లేకుండా చేశారన్నారు. మునుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.

# డబ్బులు అడిగినందుకు తమ్ముడి హత్య

- తమ్ముడిని హత్య చేసినట్టు ఒప్పుకున్న అన్న
- 12 గంటలలోపే నిందితుని పట్టుకున్న పోలీసులు
- నిందితుడు యాదయ్య రిమాండ్
- మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** భూమికి సంబంధించిన డబ్బులు విషయంలో తమ్ముని హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. భూ వివాదంలో అన్న తమ్ముడిని చంపిన ఘటన మండ లంలోని చీలపల్లిలో గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మల్కగౌని యాదయ్య తమ్ముడు శివయ్య (37)ను బండరాయితో కొట్టి చంపాడు. శివయ్య తండ్రి పేరున ఉన్న భూమిని తండ్రి చనిపోగానే అన్న యదయ్య తనపేరుపై చేసుకొని తమ్ముడికి డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. తమ్ముడు పైసలు అడుగుతుండ డంతో కోపంతో అన్న యాదయ్య మద్యం మత్తులో తమ్ముడిని బండరితో కొట్టి చం పినట్లు ఎస్సై తెలిపారు. తన తండ్రి పేరుపై ఉన్న ఐదు ఎకరాలలో ఒక ఎకరా భూమిని 7.50,000 కుదువ పెట్టినాడు, నేరస్తుడు యాదయ్య 7,50,000 కట్టి అట్టి భూమిని విడిపించుకుని తన భార్య వీరమని పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. తన తమ్ముళ్లు శివయ్య, నాగరాజ్ లు ఒక ఎకరా విలువ 23 లక్షలకు నిర్ణయించుకొని , వారికి రావాల్సిన 5,70,000 ఇవ్వమని అడగగా, తమ్ముడిని బండరాయితో ముఖంపై కొట్టి హత్య చేశాడని తెలిపారు. నేరస్థుడు మల్కగొని యాదయ్య శనివారం ఉదయం చౌరస్తాలో పోలీసు లను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ సిబ్బంది కలిసి నిందితుని పట్టుకొని విచారించగా బండరాయితో కొట్టి చంపినట్టు ఒప్పుకున్నాడ న్నారు. నేరస్తున్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన అనంతరం రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు . హత్య కేసును 12 గంటల లోపే చేదించి నేరస్తుని చాక చక్యంగా పట్టుకున్నందుకు కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ మునిపల్లి ఎస్ఐ ఏం. రాజేష్ నాయక్, కానిస్టేబుల్స్ ఎండి.హనీఫ్, పాండు, తుకారం లను అభినందించారు.

# యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి

### కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి ):**

రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు.

ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని 99 కేజీల గంజాయి,మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, యాంటీ డ్రగ్ డిఎస్పి పుష్పన్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డి డబ్ల్యు ఓ, హైమావతి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేష్, విద్యా శాఖ నుండి హరీష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంది

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :**




**పట్టభద్రులు, టీచర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి**
**మీడియా సమావేశంలో బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రధాని మోదీ సామాజికవర్గం గురించి మాట్లాడే స్థాయి లేదని, రేవంత్ రెడ్డికి మతి తప్పిందని అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని, అధికారంలో ఉన్నామని విర్రవీగి ఇష్టం వచ్చినట్టు మాట్లాడినోళ్ళు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బిజెపి రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. శనివారం రోజున కరీంనగర్ లోని శుభ మంగళ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి కి ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడడానికి సిగ్గు అనిపిస్తలేదా..? అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఓ బోగస్ ప్రక్రియ అన్నారు. సర్వే లెక్కలు బోగస్ అని తేలడంతోనే మళ్లీ సర్వే కు అవకాశం ఇచ్చారన్నారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుంటే , ప్రజలను మోసం చేసి పబ్బం గడుపు కోవాలనే కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు , టీచర్స్ తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , మాజీ మేయర్ లు డి శంకర్, సునీల్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లిది అధికార దాహపు అక్కసు

**హైదరాబాద్ (జనంసాక్షి)**



**ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడటం అవివేకం**
**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**

ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లిలాంటి టిడిపి పార్టీని మోసం చేసి తమ కులబంధువులైన ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఎల్పీలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా ? మోసం కుట్రలు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని, ఇట్టి విషయంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరిస్తూ ఖబర్దార్ దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నామని, తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తిపడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మోసం చేసిన దయాకర్ రావుది నేర చరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నమనీ, తెలంగాణ రాజకీయాల్లో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడనీ, బండి సుధాకర్ గౌడ్ టిపిసిసి అధికార ప్రతినిధి తెలిపారు.

# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**

భారత దేశ వ్యాప్తంగా పరీక్షలు, ఎలక్షన్లు, భారీ కార్యక్రమాలు మొదలైన వాటికి ఆటోమేటెడ్ యాన్సిలరీ సెక్యూరి టీ, సర్వైలెన్స్ సొల్యూషన్స్ అందిస్తున్న టెక్ ఆధా రిత కంపెని ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్ తమ ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి సం బంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసా యిదా ప్రాస్పెక్టస్‌ని(డీఆర్‌హెచ్‌పీ) సమర్పించిందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మా ట్లాడుతూ ఐపీవో కింద ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) మార్గంలో షేర్లను విక్రయించడం ద్వారా రూ. 2వేల కోట్ల వరకు సమీకరించాలని కంపెనీ భావిస్తోంద న్నారు. ఇందుకోసం ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5 గా ఉంటుందన్నారు. డిఎఎం క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, షనాన్ అడ్వై జర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 15 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చుననీ, సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి కొడుకులు బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**తలకొండపల్లి ఫిబ్రవరి15(జనంసాక్షి):**



**గ్రీన్ ఇండియా చాలెంజ్-వృక్షార్చన కార్యక్రమంలో మేము సైతం**
**17న కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహిద్దాం : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

తెలంగాణ జాతిపిత,అభివృద్ధి ప్రదాత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 17న,గ్రీన్ ఇండియా చాలెంజ్ రూప కర్త జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు.గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వృక్షార్చన కార్యక్రమ గోడ పత్రికను తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కల్వకుర్తి ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,ఇతర నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆవిష్కరించారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా వృక్షార్జన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాటినుండి వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ కృషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కొరకై శ్రమిస్తున్న లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసిలు విజితా రెడ్డి,దశరథ్ నాయక్,పగడాల రవి తేజ,నర్సింహ గౌడ్,అనురాధ పత్యానాయక్,పద్మ నరసింహ, మాజీ ఎంపీపీలు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, నిర్మల శ్రీశైలం గౌడ్,జైపాల్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,విజయ్ గౌడ్,వైస్ ఎంపీపీ ఆనంద్,గోవర్ధన్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల పరమేష్,కుమ్మరి శంకర్,జైపాల్ రెడ్డి,పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

### రాష్ట్ర గిరిజన సోదరులకు జగదీశ్వర్ గౌడ్ హార్దిక శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :**



గిరిజనుల ఆరాధ్య దైవం, జాతిజనోద్ధారకుడు సద్గురు శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ అనే శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సద్గురు సంత్ సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గిరిజన సోదరులకు ఆయన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియపూర్ డివిజన్ పరిధి నడిగడ్డ తండాలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని,1976 లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలకపాత్ర పోషిస్తున్నారని, దామాషా ప్రకారం నిధులను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. దొరల రాజ్యం పోవాలి, పేదల రాజ్యం రావాలని ప్రతి గిరిజన, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు బలంగా కోరుకున్నారని, అందరి ఆశీర్వాదంతో తెలంగాణలో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని తాండాలలో విద్యా ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నిర్మించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. విద్యతోనే ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం లభించి వారి ఎదుగుదలకు కారణం అవుతుందని, ఈ వాస్తవాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల ప్రజల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించి గుణాత్మక విద్యను అందించే పనిలో నిమగ్నం అయ్యిం దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, మనెపల్లి సాంబశివరావు, తిరుపతి, యలమంచి ఉదయ్ కిరణ్, రవి కుమార్, ప్రభాకర, రెహమాన్, గోపాల్ నాయక్, బాలు నాయక్, శివ, రవి, తండా ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఆశ హాస్పిటల్ నిర్వాకం



**ఆర్మూర్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):**

**మంథని బాధితుడికి వైద్యం వికటించి రెండు కిడ్నీలు ఫెయిల్**
**కిడ్నీ సమస్యకు ఓపెన్ సర్జరీ చేసిన వైనం**

ఆర్మూర్ ఆశ హాస్పిటల్ నిర్వాకం మరింత దారుణ స్థితికి మారింది. చిన్నపాటి వైద్యానికి సైతం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రాణాలు దక్కకుండా చేస్తున్నా ఆసుపత్రులు ఎందుకని జనాలు మండిపడుతున్నారు. బాధితుడికి కిడ్నీ సంబంధిత చికిత్స చేసి ఇన్ఫెక్షన్ కావడంతో ఆర్మూర్ ఆశ హాస్పిటల్ చేతులెత్తయగా యశోద హాస్పిటల్ లో లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించిన రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని హైదరా బాద్ వైద్యులు షాకిచ్చారు. లక్షలు ఖర్చు పెట్టేంత ఆర్థిక స్తోమత లేని బ్రాహ్మణపల్లి చిన్నారెడ్డికి న్యాయం చేయాలని బంధువులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే ఆర్మూర్ మండలంలోని మంథని గ్రామానికి చెందిన బ్రాహ్మణపల్లి చిన్నారెడ్డి (45) కిడ్నీ స్టోన్ తో బాధపడుతున్నాడు. బంధువులు చిన్నారెడ్డిని గత నెలలో వైద్యం కోసం ఆశ హాస్పిటల్ కి తీసుకొచ్చారు. డాక్టర్లు పరీక్షించి ఆపరే షన్ చేయాలని సూచించారు. ఆశ హాస్పి టల్ లో యూరాలజీ డాక్టర్లు అందుబా టులో లేకున్నా నిజామాబాద్ లోని మరొక డాక్టర్ తో ఓపెన్ సర్జరీ చేసి ఆపరేషన్ బాగా జరిగిందని డిశ్చార్జ్ చేశారు. డిశ్చార్జ్ అయిన మూడు రోజులకు విపరీతమైన జ్వరం రావడంతో మళ్లీ ఆశ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఇన్ఫెక్షన్ అయ్యిందని హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. యశోదలో రోజుకు లక్ష అవుతున్న డాక్టర్లు చిన్నారెడ్డి ప్రాణానికి హామీ ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిన్నారెడ్డికి న్యాయం చేయాలని బంధువులు,గ్రామస్తులు కోరుతున్నారు.




# ఆదర్శప్రాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

### ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి

**బాలానగర్ ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**



: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి పేర్కొన్నారు. బంజారా సోదర సోదరీమణులందరికీ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా బాలానగర్ మండలం పెద్దబాయితండాలో శనివారం పెద్దబాయి తండా, గోరిగడ్డ తండా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక గురువని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలి అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా అనిరుద్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెద్దబాయి తండా మరియు గోరిగడ్డ తండాలలో సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి ఇస్తానన్న ఐదు లక్షల రూపాయల ను త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్, శ్రీనాథ్, మోహన్, సికిందర్, వినోద్, సేవాలాల్, వెంకట్, రమేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికుల సేఫ్టీ, సెక్యూరిటీ, సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే..

● వెల్లడించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్



**ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ 19వ త్రై వార్షిక జాతీయ మహాసభలు ఫిబ్రవరి 12,13 తేదీలలో నాగపూర్ లో జరిగినవి, సురేంద్ర కుమార్ పాండే డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బిఎంఎస్, బొగ్గు గనుల శాఖ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి దేశంలోని 10 బొగ్గు సంస్థలు సీఎంపిడిఐఎల్, నైవేలి నుండి 800 మంది ప్రతినిధులు హాజరైనారు. మహాసభలో పలు తీర్మానాలు ఆమోదించారు సీఎంపీఎఫ్, పెన్షన్: కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయం ప్రక్షాళన చేయాలని కార్మికులందరికీ ఆన్ లైన్ సేవలు అందించాలని, (సిఎంపిఎఫ్) కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ లో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐచే దర్యాప్తు జరిపి (డిహెచ్ఎఫ్ఎల్) దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో పెట్టుబడి పెట్టిన నాన్ కన్వర్టబుల్ డిబేంచర్స్, కోట్ల రూ 1390.25 ఇన్ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ ఇ-ఫైనాన్షియల్ సర్వీసెస్ లో రూ.727.67 కోట్లు, రిలయన్స్ క్యాపిటల్ లో రూ.150 కోట్లు పెట్టుబడులు, ఆ సంస్థలు దివాలా తీయడం వల్ల తిరిగి చెల్లించలేదని సిఎంపిఎఫ్ఓ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అధికారులు సరియైన సమయంలో స్పందించక పోవుట వల్ల బొగ్గు గని కార్మికుల సొమ్ము రాబట్ట లేకపోయారు, కాబట్టి ఈ విషయంపై సీబీఐ చేత దర్యాప్తు చేసి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి కార్మికుల సొమ్ము రాబట్టి అధికారులను శిక్షించాలని తీర్మానించినారు. బొగ్గు గనులలో దినదినం పర్మనెంట్ కార్మికులు తగ్గించి ఉత్పత్తి పెంచుతు కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తు కనీస సౌకర్యాలు వేతన సామాజిక భద్రతపై ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని 1990లో సిఐఎల్ 6.5 లక్షల కార్మికులు ఉంటే ప్రస్తుతం 2.07 మాత్రమే కార్మికులు ఉన్నారని 2023-24లో 774ఎంటి ఉత్పత్తి జరుగుతుందని ప్రతి సంవత్సరం 10% ఎక్కువ ఉత్పత్తి లక్ష్యం నిర్ణయిస్తున్నారని యాంత్రీకరణ పేరుతో పర్మనెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ కార్మికులను పెంచడం వలన రాబోయే రోజులలో కార్మికులలో అశాంతి ఏర్పడే అవకాశం ఉందని అందువలన పర్మనెంట్ మరియు కాంట్రాక్ట్ కార్మికుల నిష్పత్తి సగానికి సగం ఉందని అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ కార్మికులకు లభించే అన్ని సదుపాయాలు హక్కులు కల్పిస్తు కనీస వేతనం బొగ్గు గని కార్మికులకు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ నిర్ణయించాలని అప్పటివరకు కనీస వేతనం అందరికీ హైపవర్ కమిటీ వేతనం చెల్లించి గ్రాడ్యుటి,పెన్షన్, సిఎంపీఎఫ్ ఈఎస్ఐ పియంఇ, సామాజిక, భద్రత కల్పించాలని తీర్మానించినారు.

### దేశవ్యాప్త బొగ్గు గనులలో రక్షణ చర్యలు

బొగ్గు గనులలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసినారు 2021లో 29, 2022లో 20, 2023లో 29, 2024లో 25 దుర్ఘటనలు జరిగాయి, అంతర్జాతీయ సేఫ్టీ రూల్స్ ప్రకారం మరియు డీజీఎంఎస్ నిబంధనల ప్రకారం బొగ్గు గనులలో పనులు నిర్వహించుట లేదు బి.ఎం.ఎస్ ప్రతినిధుల సమావేశంలో చర్చించిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వం స్పందించి కేంద్ర బొగ్గు గనుల కార్యదర్శి నిర్దేశించిన ప్రకారం జీరో యాక్సిడెంట్ పొటెన్షియల్ తీసుకురావాలని తీర్మానించినారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సామాజిక భద్రత కింద వరిష్ఠ ప్రజలకు రూపాయలు 4000వేలు10 పెన్షన్ ఇస్తుంది బొగ్గు గని కార్మికుల కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ కింద రూ.1000 కనీసం చెల్లించుట సోషల్ అండ్ అన్ జస్టిస్ కాబట్టి కనీస పెన్షన్ రూపాయలు 10000 చెల్లించాలని తీర్మానించినారు పెన్షన్ కు వైద్య సదుపాయాలు మరియు ఎం ప్యానల్ హాస్పిటల్స్ ఎక్కువ పెంచాలని తీర్మానించినారు. పై సమస్యల పరిష్కారానికి అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేయాలని తీర్మానించినారని యాదగిరి సత్తయ్య అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# హాట్స్పాట్ క్రికెట్ స్టేడియంలో కేసీఆర్ ట్రోఫీ



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** ఈ నెల 17 న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా కెసిఆర్ క్రికెట్ ట్రోఫీని నిర్వహించారు. భారాస మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ఆద్వర్యంలో పెద్ద మంగళరంలోని హాట్ స్పాట్ క్రికెట్ స్టేడియంలో కె.సి.ఆర్ ట్రోఫీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై ప్రారంభించి కాసేపు క్రికెట్ బ్యాట్ పట్టుకొని బ్యాటింగ్తో బంతిని బౌండ్రీ దాటించారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నీలకంఠం శివరామకృష్ణ, చావా సందీప్, తెల్ల జస్వంత్, రాజశేఖర్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, బండారు ఉదయ్ కిరణ్ లు ఎంతో శ్రమనోర్చి సహకారాన్ని అందించారన్నారు. ఈ సందర్భముగా మొత్తం 14 జట్టులు అవాస ఫ్రైడ్, గరుడా, వీ.టీ నైట్స్, ఎక్ట్రీమ్ 11, ఔరెలిలా అవెంజర్స్, వారియర్స్ 11, ఏస్ అట్లాంటిస్, జై భవాని, ఈగెల్స్, జై వీర్ హనుమాన్, జీ 2 స్ట్రైకర్స్ , జై హనుమాన్ 11, ఆల్ఫా 11.

ఐరా స్పోర్ట్స్ ఆటలో మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, రామసుబ్బ రెడ్డి, బుద్దోలు బాబు, షేక్ ఆరిఫ్, దిలీప్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టి-సాట్ 'అందమైన చేతి రాత'

● విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠాలు ప్రసారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** అందమైన చేతిరాత కళను విద్యార్థులందరికీ పంచేందుకు టి-సాట్ నెట్వర్క్ ప్రత్యేక పాఠ్యాంశాలను ప్రసారం చేయనుంది. ఫిబ్రవరి 16వ తేది ఆదివారం మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట వరకు కాలిగ్రఫీ 'అందమైన చేతి రాత' పై ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్లు టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చేతి రాత సరిగా లేక అనేక ఇబ్బందులు పడటమే కాకుండ, పరీక్షల్లో మార్కులు కోల్పోతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం అనుభవం కలిగిన హ్యాండ్ రైటింగ్ నిపుణుల చే ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం చేయనున్నట్లు సీఈవో వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. జర్మనీ లో విద్యనభ్యసించే ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేసిందని గుర్తు చేశారు. కాలిగ్రఫి పై సందేహాలకు 040-23540326/726 టోల్ ఫ్రీ నంబర్ 1800 425. 4039 లకు కాల్ చేయాలని సూచించారు. బుక్ రివ్యూ – ' పుస్తక సమీక్ష' 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పెంచే విధంగా పుస్తకాల సమీక్ష ('బుక్ రివ్యూ') కార్యక్రమం నిర్వహించేందుకు తెలంగాణాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల నుండి నామినేషన్లు ఆహ్వానించిందని, రచయిత రచించిన పుస్తక సారాంశాన్ని సంక్షిప్తంగా వివరిస్తే, విద్యార్థులకు అదనపు జ్ఞానాన్ని అందించినవారమౌతామని, పుస్తక సమీక్షపై ఆసక్తి ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ తమ పేర్లతో కూడిన వివరాలను tsatnipuna@gmail.comకు మెయిల్ చేయడం లేదా 7337558051 ఫోన్ చేసి అందచేయాలని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి

● రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్



**తాండూరు, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని బిజేపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తాండూర్ నియోజకవర్గం లోని పలు గిరిజన తండాలలో జరిగిన సంతు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలని గిరిజనులు అత్యంత ఉత్సాహంగా సంబరంగా స్వచ్ఛందంగా చాలా గొప్పగా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు.గిరిజనులు దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రాంతంలో ఉపాధి లేక బొంబాయి, పూణేలాంటి నగరాలకు వలస వెళ్లి బ్రతుకులు వెలదీస్తున్నారని, అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారన్నారు .ఆర్థికంగా స్థిరపడ్డ కొంతమంది గిరిజన సోదరులు వల్ల స్వగ్రామల్లో దేవాలయాలు నిర్మించి పూజా కార్యక్రమాలు కొనసాగించడం చాలా గొప్ప విషయమని, గోరుమాటి బంజారా సమాజం హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ, సనాతన ధర్మాన్ని రక్షిస్తూ వారి కాళ్లపైనే వారు నిలబడే విధంగా ఎవరిపై ఆధారపడకుండా జీవిస్తున్న తీరుని ప్రశంసిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు .అదేవిధంగా ప్రభుత్వాలు గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు సూచన మేరకు గిరిజన యువకులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా నాయకులు కృష్ణ ముదిరాజ్ , మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ అంతారం లలిత , కౌన్సిలర్ బాలప్ప, బంటారం భద్రేశ్వర్ , మిట్టి శ్రీనివాస్, మంతటి రాజు, బషీరాబాద్ మండల అధ్యక్షులు జగన్ ముదిరాజ్ ,పెద్దేముల్ మండల మాజీ అధ్యక్షులు హరీష్ గౌడ్, రామయ్య నాయక్ ,బోయిని నర్సింహులు ,కృష్ణ లు పాల్గొన్నారు.

# చదువుతోనే బాలిక ఉన్నతమైన శిఖరాలు

● జిల్లా సంక్షేమ అధికారి కే. సుధారాణి



**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో "భేటీ బచావో బేటి పడావో "దశాబ్ది వేడుకలలో భాగంగా అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి మాట్లాడుతూ అమ్మాయికి చదువు చెప్పు ఆమె ప్రపంచాన్ని మారుస్తుందనీ అన్నారు. ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెట్టు ఏ విధంగా భవిష్యత్తులో పర్యావరణానికి, మనిషి జీవనానికి ఉపయోగపడుతుందో అమ్మాయి చదువు కూడా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అటవీశాఖ యొక్క సహకారంతో పాఠశాల ఆవరణలో అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ వినోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ నంద కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టకు సహకరిద్దాం




**పెబ్బేరు, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు సహకరించాలని పెబ్బేరు చెలిమిళ్ళ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు కోరారు. శనివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధి లో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్నటువంటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వచ్చే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతనంగా కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలిపారు. అందుకు గత పాలకవర్గం ఆధ్వర్యంలో.ఉమ్మడి జిల్లాలోని ఎక్కడ లేనివిధంగా మన పెబ్బేరులో 80 లక్షల వ్యయంతో అంగరంగ వైభవంగా అంబేద్కర్ పార్కు ను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు గత పాలకవర్గానికి అంబేద్కర్ యువజన సంఘాల తరపునుంచి ధన్యవాదాలు తెలిపారు అదే పార్కులో గత పాలకవర్గం ఆధ్వర్యంలో... స్థాపించినటువంటి అంబేద్కర్ ఫైబర్ విగ్రహాన్ని తొలగించి అదే స్థానంలో నూతనంగా అంబేద్కర్ కాంశ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. పెబ్బేరు మునిసిపాలిటి మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పెబ్బేరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కేశపాక మహేష్ చెలిమిల యువజన సంఘం అధ్యక్షులు తిమ్మనగారి మహేష్, సంఘం సభ్యులు గంధం ఉత్తంకుమార్ సహదేవుడు ఎర్రం భరత్ గంధం సునీల్ అడ్డాకుల రాజు గంధం పాండు సిద్ది అశోక్ దేవరపల్లి వెంకటేష్ సిద్ది పవన్, డి. కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

● అఖిల భారత రైతు కూలి సంఘం



**చేవెళ్ల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారంటీల హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అఖిల భారత రైతు కూలి సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు న్యాలట అశోక్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని మడికట్టు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తయిన ఇప్పటికీ ఆరు గ్యారంటిలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం తుంగలో తొక్కారని అన్నారు. పెన్షన్లు పెంచడంలో కనీసం ఆలోచన కూడా లేదన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ హామీలను అమలు చేయడంలో లేదన్నారు. ఈ నెల 20వ తేదీన నగరంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, సురేష్, గణేష్, సిద్ధార్థ ,శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, జనార్ధన్, చంద్రయ్య, జంగయ్య, రాఘవేందర్, రామయ్య, రఘుపతి రెడ్డి, రామయ్య, శేఖర్, దశరథ్ , శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బకాయిలు చెల్లించని ఇంటికి సీల్

**కీసర, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కుందన్ పల్లి లో విజయ ప్రభ మరియు ఐశ్వర్యల కమర్షియల్ ఇంటిపన్నులు బకాయిలు ఉన్నందున, వారు బకాయిలు చెల్లించని కారణం చేత వారి ఇంటికి మున్సిపల్ మేనేజర్ వెంకటేశం ఆద్వర్యంలో సీల్ వేయడం జరిగింది. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని ఇంటి పన్నులు చెల్లించని వారు పన్నులు చెల్లించాలని కోరారు. లేనిచో బకాయులు చెల్లించని యెడల ఇంటికి సీల్ వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేశం,వార్డు అధికారులు ,బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.



# పెళ్లి పేరిట మ్యాట్రి"మనీ"

● తెలుగు రాష్ట్రాల్లో పలువురు అమ్మాయిలకు కుచ్చుటోపీ

● నిందితుడు అరెస్టు



**చేర్యాల, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** మ్యాట్రిమోనీ పేరుతో అమ్మాయిలతో పరిచయం పెంచుకొని డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు చేర్యాల సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా బేతంచెర్లకు చెందిన గుమ్మన వివేకానంద రెడ్డి ఆమె వ్యక్తి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అమ్మాయికి మ్యాట్రిమోనీ పేరుతో ఒక లింక్ పంపాడు. ఈ లింకును ఓపెన్ చేసిన అమ్మాయి అతనితో మాట్లాడి ఒకరికొకరు నచ్చి, నిందితుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తర్వాత తిరిగి ఇస్తానని విడతలవారీగా అమ్మాయి దగ్గర రూ.5,50,000లు తీసుకున్నాడు. తర్వాత సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. పెళ్లి పేరుతో వివేకానంద రెడ్డి మోసం చేశాడని అమ్మాయి చేర్యాల పోలీసులకు దరఖాస్తు చేసింది. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన పోలీసులు పరిశోధనలో భాగంగా నిందితుడిని శనివారం అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ వివరించారు. మ్యాట్రిమోనీ పేరుతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో మరి కొంతమందిని అమ్మాయిల వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలుస్తున్నదని ఆయన వివరించారు. వారి వెంట ఏఎస్ఐ నవీన్ కుమార్, కానిస్టేబుల్ హనుమంతు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# కులగణనలో నమోదుకాని వారికి మరో అవకాశం

● ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు సర్వే





**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** కుల గణనలో ఇప్పటి వరకు నమోదు కానీ వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిన నేపథ్యంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111 ను ఏర్పాటు చేసారు. ఈ కాల్ సెంటర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది. ఇప్పటి వరకు కుల గణన లో నమోదు కానీ కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్ కు కాల్ చేసి వారి, మొబైల్ నెంబర్, అడ్రస్ తో పాటుగా పోస్టల్ పిన్ కోడ్ నెంబర్ ను తెలియజేయాల్సి ఉంటుంది. కాల్ సెంటర్లో కాల్ వచ్చినప్పుడు ఆపరేటర్ చేయవలసిన నియమ నిబంధనలు గురించి శనివారం కంప్యూటర్ ఆపరేటర్లకు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ అవగాహన కల్పించారు. కాల్ సెంటర్ లో ఆపరేటర్ ప్రవర్తించాల్సిన పద్ధతి పై వివరించారు. ఈ కాల్ సెంటర్ జిహెచ్ఎంసి పరిధితో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన కాల్స్ కూడా స్వీకరించి, అట్టి వివరాలను సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఫార్వర్డ్ చేస్తారు. అయితే కాల్ చేసే వ్యక్తి పూర్తి వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఫోన్ నెంబర్, పూర్తి అడ్రస్, పిన్ కోడ్ నెంబర్ తెలియజేయాల్సి ఉంటుంది. కాల్ సెంటర్ కు కాల్ వచ్చిన సందర్భంలో ఆపరేటర్ ముందుగా అడగాల్సిన అంశాలను ఈ శిక్షణ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వివరించారు. కులగుణనలో నమోదు కాని వారి కోసం ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు మరోసారి సర్వే కొనసాగిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాల్ సెంటర్ ద్వారా పేరు, వీధి, గ్రామం, మొబైల్ నెంబర్, ఇంటి నెంబర్, పట్టణాలలో అయితే సర్కిల్ లేదా వార్డు నెంబర్ వివరించిన పక్షంలో అడ్రస్ ప్రకారం ఎన్యుమరేటర్ వారి ఇంటికి వెళ్లి కులగణన చేస్తారు. మొబైల్ నెంబర్ తో సెర్చ్ చేసి సంబంధిత వ్యక్తి పాత డేటా బేస్లో నమోదు అయ్యారా లేదా వివరాలు ఉన్నాయా అన్నది పరిశీలించి, లేని పక్షంలో సంబంధిత వ్యక్తి, పేరు, అడ్రస్ అడుగుతారు. ముందుగా జీహెచ్ఎంసీనా లేదా నాన్ జీహెచ్ఎంసీనా అన్న వివరాలు అడుగుతారు. జీహెచ్ఎంసీ పరిధి కానటువంటి వారైతే మున్సిపాలిటీ వార్డు నెంబర్, అడ్రస్, గ్రామం అయితే మండలం అడుగుతారు. ఆయా వివరాలను తెలియజేసి పక్షంలో ఎన్యుమరేటర్ ఇంటి వద్దకు వచ్చి కుల సర్వే వస్తారు. ఇప్పటి వరకు కులగణన సర్వేలో నమోదు చేసుకోని వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఇంటిదారి పట్టిన విదేశీ సంస్థాగత మదుపరులు

విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) ఇంటిదారి పట్టారు. భారతీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వీలైనంత ఎక్కువగా వెనక్కి తీసేసుకుంటున్నారు. దేశీయంగా పెట్టుబడులు పెడుతున్న ఎఫ్ఐఐల్లో సుమారు 35 శాతం అమెరికాకు చెందినవారే. అగ్రరాజ్యాధినేత ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వీరి పెట్టుబడుల ఉపసంహరణలు ఇటీవలికాలంలో పెరిగాయి.

విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) ఇంటిదారి పట్టారు. భారతీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వీలైనంత ఎక్కువగా వెనక్కి తీసేసుకుంటున్నారు. దేశీయంగా పెట్టుబడులు పెడుతున్న ఎఫ్ఐఐల్లో సుమారు 35 శాతం అమెరికాకు చెందినవారే. అగ్రరాజ్యాధినేత ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వీరి పెట్టుబడుల ఉపసంహరణలు ఇటీవలికాలంలో పెరిగాయి. జనవరిలో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకోవడం గమనార్హం. గత నెల 23 రోజులు ట్రేడింగ్ జరిగితే 22 రోజులు ఎఫ్ఐఐలు అమ్మకాలకే పెద్దపీట వేశారు. ఫిబ్రవరిలోనూ ఇదే జరుగుతుండగా.. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తరలిపోయిన విదేశీ పెట్టుబడుల విలువ లక్ష కోట్ల రూపాయలపైనే ఉన్నట్టు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్డీఎల్) ద్వారా అందుతున్న సమాచారం. ఈ నెలలో 10 రోజులపాటు ట్రేడింగ్ జరిగితే, 9 రోజులు పెట్టుబడుల ఉపసంహరణలే. ఈ క్రమంలోనే ఈ నెలలో ఇప్పటిదాకా రూ.27,856.34 కోట్లు వెనక్కిపోయినైట్టెంది.



**మోదీ హయాంలో..**

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో విదేశీ పెట్టుబడిదారులు యూటర్న్ తీసుకోవడం ఇప్పుడు అత్యంత గమనించదగ్గ అంశంగా నిలుస్తున్నది. గడిచిన పదేండ్లలో భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐ పెట్టుబడుల వాటా 4 శాతానికిపైగా క్షీణించింది. 2015 జనవరిలో 20.2 శాతంగా ఉంటే.. ఈ ఏడాది జనవరిలో 16 శాతంగా ఉన్నది. ఇది 12 ఏండ్ల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఇక గత ఏడాది అక్టోబర్ నుంచి ఎఫ్ఐఐలు తీవ్ర అమ్మకాల ఒత్తిడిలోనే ఉంటున్నారు. అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నారు. నిరుడు డిసెంబర్‌తో పోల్చితే గత నెల జనవరిలో ఎఫ్ఐఐ ఈక్విటీ అసెట్స్ అండర్ కస్టడీ (ఏయూసీ) కూడా రూ.67.7 లక్షల కోట్లకు పడిపోయాయి. డిసెంబర్ ఆఖర్లో రూ.71.1 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో నెల రోజుల్లో రూ.3.4 లక్షల కోట్లు హరించుకుపోయినట్టు తేలింది.

**బ్యాంకింగ్, ఐటీకి దూరం**

బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లకు ఎఫ్ఐఐలు దూరంగా ఉంటున్నారు. ఒక్క జనవరిలోనే 2.8 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులను బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) సూచీ నుంచి ఎఫ్ఐఐలు వెనక్కి తీసుకున్నారు. ఐటీ రంగం నుంచి కూడా747 మిలియన్ డాలర్ల పెట్టుబడులు తరలిపోయాయి. ఇక చమురు-గ్యాస్, ఆటో రంగాల షేర్లపై పెట్టిన పెట్టుబడులూ తగ్గిపోతున్నాయి. ఆటో నుంచి 672 మిలియన్ డాలర్లు వెళ్లిపోయాయి. కాగా, అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కారు ఖాయమైన దగ్గర్నుంచే ఎఫ్ఐఐలు.. భారతీయ మార్కెట్లకు మరింత దూరంగా కదులుతున్నారు. డాలర్ విలువ పెరిగి రూపాయి బలహీనపడటం, స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకోవడం, బంగారం ఆకర్షణీయంగా మారడం, పరస్పర సుంకాలతో వాణిజ్య యుద్ధం భయాలు వెంటాడటం వంటివి ఎఫ్ఐఐలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.




# లాభాల్లోకి బీఎస్ఎన్ఎల్

ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.262 కోట్ల లాభాన్ని ఆర్జించింది. 17 ఏండ్ల తర్వాత తొలిసారిగా సంస్థ లాభాలను ఆర్జించడం విశేషమని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా తెలిపారు.

ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.262 కోట్ల లాభాన్ని ఆర్జించింది. 17 ఏండ్ల తర్వాత తొలిసారిగా సంస్థ లాభాలను ఆర్జించడం విశేషమని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా తెలిపారు. వ్యాపారాన్ని మరింత విస్తరించడంతోపాటు చందాదారులను పెంచుకోవడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. జూన్ త్రైమాసికంలో 8.4 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉండగా, అదే డిసెంబర్ చివరినాటికి ఈ సంఖ్య 9 కోట్లకు పెరిగినట్లు వెల్లడించారు.

మొబిలిటీ సేవలు అందించడంతో వచ్చిన ఆదాయంలో 15 శాతం వృద్ధి నమోదుకాగా, అలాగే ఫైబర్-టూ-ది-హెూమ్ (ఎఫ్‌టీటీహెచ్) ఆదాయంలో 18 శాతం పెరుగుదల కనిపించింది. మరోవైపు, ఆర్థిక చెల్లింపులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. 4జీ సర్వీసులను విస్తరించడానికి దేశవ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయడంలో భాగంగా ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేసినట్లు, వీటిలో 60 వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి లక్ష టవర్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నదన్నారు.




# హైదరాబాద్ గ్రీన్ ఫార్మా ఫ్యూచర్ సిటీ

## ఐజిబిసి గ్రీన్ అండ్ సస్టైనబుల్ చర్యలు

హైదరాబాద్ (జనంసాక్షి): కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025 మొదటి ఎడిషన్‌ను హెచ్ఐసిసి, నోవాటెల్, హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన భవన నిర్మాణ పద్ధతులను చర్చించి ప్రోత్సహించేందుకు బిల్డర్లు, డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్‌లతో పాటు ప్రభుత్వం నుండి కీలకమైన వాటాదారులను "కలిసి సుస్థిర భవిష్యత్తును నిర్మించడం - పీపుల్ సెంట్రిక్ అప్రోచ్" అనే సమ్మిట్‌లో సమావేశం జరిగింది. భారతదేశంలో గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంబించడంలో తెలంగాణ కీలకమైన ఆటగాడిగా ఎదుగుతోంది, స్థిరమైన పట్టణాభివృద్ధికి ప్రముఖ కేంద్రంగా నిలుస్తోంది. ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వం మల్లు భట్టి విక్రమార్కజీ డాక్టర్ ఇ విష్ణు వర్ధన్ రెడ్డి, (ఐఎఫ్ఎస్) ప్రత్యేక కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్యం, ప్రభుత్వం తెలంగాణ, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిజిఐఐసి) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌జీ రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్, క్రెడాయ్, హైదరాబాద్‌జీ అనిల్ కుమార్ ఎపూర్, సీఐఐ సదరన్ రీజియన్ గత ఛైర్మన్‌జీ సి శేఖర్ రెడ్డి, నేషనల్ వైస్ చైర్మన్, ఐజి బి సిబీ ఆర్ శ్రీనివాస్ మూర్తి, చైర్మన్, ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్‌జీ కేఎస్ వెంకటగిరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ హాజరయ్యారు.. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం తన సుస్థిరత లక్ష్యాలను

సాధించడంలో మొత్తం రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో లోతైన నిబద్ధతను ఎత్తిచూపారు. హరిత, స్వచ్ఛమైన తెలంగాణను నిర్మించడంలో మా ప్రభుత్వం లోతుగా పెట్టుబడి పెట్టింది మరియు ఇది చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము. సీఐఐ ఐజిబిసితో మరింత సన్నిహితంగా పని చేయడం ద్వారా ప్రతి రంగం అంతటా పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రతి పౌరుడిని చేరుకోవడం, మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా సమగ్ర అభివృద్ధిని పెంపొందించడం మా ప్రధాన ప్రాధాన్యత అన్నారు.

# సెబీకి ముసాయిదా ఐపీవో పత్రాలు దాఖలు చేసిన అడ్వాన్స్డ్ సిస్-టెక్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) : అడ్వాన్స్‌డ్ సిస్-టెక్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్(ఐపీవో)కి సంబంధించిన ముసా యిదా పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ కి సమర్పించిందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ముసాయిదా ప్రాస్పె క్టస్ (డీఆర్‌హెచ్‌పీ) ప్రకారం రూ.115 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రస్తుత ప్రమోటర్లు 15.27 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నట్లు పేర్కొన్నారు.
ప్రమోటర్లయిన ముకేష్ ఆర్ కపాడియా, ఉమెద్ అమర్‌చంద్ ఫిఫాద్రా, చెరి 7.64 లక్షల షేర్లను విక్రయించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 82.57 శాతం వాటాలు ఉన్నాయన్నారు. తాజాగా షేర్ల జారీ ద్వారా సమీకరించే నిధులను పెట్టుబడి వ్యయాలు, దీర్ఘకాలిక నిర్వహణ మూలధనం, కా ర్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకో నుందని తెలిపారు. చమురు, గ్యాస్ టెర్మినల్స్ కోసం అధునాతన ఆటోమేటెడ్ మీటరింగ్ సిస్టం లు సహా ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సొల్యూష న్స్‌పై కంపెనీ ప్రధానంగా దృష్టి పెడుతోందన్నారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి దేశ, విదేశాల్లో 200 పైచిలుకు ఇన్‌స్టాలేషన్లు చేసిందన్నారు. ఇంగా వెం చర్స్, సొవిలో క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.

# భెల్‌కు సింగరేణి భారీ ఆర్డర్

ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పరికరాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(భెల్) మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ యూనిట్‌కు సంబంధించిన రూ.6,700 కోట్ల విలువైన ఆర్డర్ భెల్ దక్కించుకున్నది.

ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పరికరాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(భెల్) మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ యూనిట్‌కు సంబంధించిన రూ.6,700 కోట్ల విలువైన ఆర్డర్ భెల్ దక్కించుకున్నది. ఇందుకు సంబంధించి ఇరు సంస్థల మధ్య అధికారిక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా ఈ ప్రాజెక్టునకు సంబంధించి డిజైనింగ్, ఇంజినీరింగ్, తయారీ, సరఫరా, కమిషనింగ్‌తోపాటు సివిల్ వర్క్ చేయాల్సి ఉంటుందని భెల్ ఒక ప్రకటనలో పేర్కొంది. మంచిర్యాల జిల్లాలో సింగరేణి సంస్థ నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల ఆదిలాబాద్ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును ఈపీసీ(ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిన నిర్మించాల్సివుంటుందని భెల్ పేర్కొంది. ఇప్పటికే సింగరేణికి చెందిన 1,200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను భెల్ నిర్వహించింది.

# బెస్ట్ బ్రాండింగ్ టీంగా భారతి సిమెంట్స్



ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి) : బెస్ట్ బ్రాండింగ్ అండ్ అడ్వర్టైజింగ్ టీం అఫ్ ది ఇయర్ గా అవార్డును భారతి సిమెంట్ టీం సభ్యులు విజ య్ కుమార్, పవన్ కుమార్ లు అందుకున్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవాటెల్ లో బిజినెస్ ఎక్స లెన్స్ అవార్డ్స్ 2వ ఎడిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీ, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దీనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 60కి పైగా పురస్కారాలు అందులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ, టీజీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ లయన్ వై కిరణ్(హానరరీ కాన్సు ల్ ఆఫ్ బల్గేరియా, సీఈవో, సుచిరిండియా గ్రూప్), రవీందర్ రెడ్డి(మార్కెటింగ్ డైరెక్టర్ భారతి సిమెం ట్), వేణు వినోద్(మేనేజింగ్ డైరెక్టర్ సైబర్ సిటీ బిల్డర్స్, డెవలపర్స్), ఎం.రాజ్ గోపాల్(మేనేజింగ్ డైరెక్టర్ హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె.సం ధ్యారాణి(మేనేజింగ్ డైరెక్టర్ హై బిజ్ టీవీ ఎల్. ఎల్.పి) పాల్గొన్నారు.

# బీర్ టిన్లపై గాంధీజీ బొమ్మ..




భారత జాతిపిత మహాత్మా గాంధీకి ఘోర అవమానం జరిగింది. గాంధీజీ బొమ్మలను బీరు టిన్లపై ముద్రించి విక్రయిస్తున్నారు. ఈ బీరు టిన్లపై గాంధీజీ ఉన్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీజీ ఫోటోలతోపాటు పేరు, సంతకం కూడా ఆ బీర్ టిన్లపై ముద్రించడం గమనార్హం. ఇంతకీ ఆ బీర్ టిన్లను తయారు చేసింది ఏ కంపెనీ. వాటిని ఎక్కడ విక్రయిస్తున్నారు అనే విషయాలు చూద్దాం.

మద్యం, మాంసం ముట్టకూడదు అనేది జాతిపిత మహాత్మా గాంధీ సూచన. అంతేకాకుండా మద్యపాన నిషేధం కోసం ఆయన ఎన్నో పోరాటాలు కూడా చేశారు. అలాంటి గొప్ప వ్యక్తికి అదే మద్యం విషయంలో అవమానం చోటు చేసుకుంది. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చినందుకు గుర్తుగా.. గాంధీజీ విగ్రహాలను దేశంలోని ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మనం నిత్యం వాడే కరెన్సీ నోట్లపై గాంధీజీ ఫోటోను ముద్రిస్తున్నారు. అలాంటిది.. ఏకంగా బీరు టిన్లపై మహాత్మా గాంధీ ఫోటోలను ప్రింట్ చేస్తోంది ఓ కంపెనీ. ఆ కంపెనీ తాము తయారు చేసే బీర్లపై గాంధీజీ బొమ్మలతోపాటు ఆయన పేరు, సంతకాన్ని కూడా ముద్రించి అమ్ముతోంది. వీటికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. రష్యాకు చెందిన రీవోర్ట్ కంపెనీ ఈ బీర్లను తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. రష్యాకు చెందిన రీవోర్ట్ కంపెనీ హాజీ ఐపీఏ పేరుతో బీర్ టిన్లను విక్రయిస్తోంది. ఆ బీర్ టిన్లపై మహాత్మాగాంధీ ఫోటోను.. ఆయన సంతకాన్ని పేరును కూడా ముద్రించి అమ్ముతుండటం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ జాతిపిత అయిన గొప్ప నాయకుడిని ఇలా అవమానించేలా ఆయన ఫోటోను బీర్ టిన్లపై ముద్రించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవితాంతం శాఖాహారిగా.. మద్యపానం ముట్టని వ్యక్తిగా ఉన్న గాంధీజీ ఫోటోను బీర్ టిన్లపై ఎలా ముద్రిస్తారంటూ నెటిజన్లు కూడా ఆ ఫోటోలు, వీడియోలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2018లో ఈ ఐపీఏ బీర్ ఫిఫా వరల్డ్ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లో హైలెట్‌గా నిలిచింది. రష్యాలోని నిజ్నీ నావ్‌గోరోడ్‌లోని ఒక బార్‌లో ఫుట్‌బాల్ ఫ్యాన్స్ బీర్ తాగుతుండగా.. దానిపై గాంధీజీ బొమ్మ ఉండటంతో వారు ఫోటో, వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అవుతోంది. ఆ రీవోర్ట్ కంపెనీ కేవలం గాంధీజీని మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గొప్ప వ్యక్తులుగా కీర్తించిన వారి పేర్లు, ఫోటోలను కూడా బీర్లపై ప్రింట్ చేసి విక్రయిస్తోంది. మదర్ థెరిసా, నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ పేర్లతో కూడా రివోర్ట్ కంపెనీ బీర్లను ఉత్పత్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే మహాత్మా గాంధీ ఫొటోతో ఉన్న బీర్లు గతంలో కూడా వెలుగులోకి వచ్చాయి. 10 ఏళ్ల క్రితం ఓ అమెరికా కంపెనీ కూడా ఇలాగే గాంధీజీ ఫోటోను బీర్ బాటిల్‌పై ముద్రించగా.. దానిపై హైదరాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలు అయింది. దీంతో ఆ కంపెనీ స్పందించి క్షమాపణలు చెప్పడంతో ఆ వివాదం ముగిసిపోయింది.

# అమెరికా సైన్యంలో ట్రాన్స్‌జెండర్లు చేరేందుకు నిషేధం..

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి షాకుల మీద షాకులు ఇస్తున్నారు. ఎవరూ ఊహించని స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటూ అనేక మందికి కోపం తెప్పిస్తున్నారు. తాజాగా అమెరికా ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం విధించారు. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ మిలిటరీయే ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇకపై సైన్యంలోకి ట్రాన్స్‌జెండర్లను తీసుకోబోమని వివరించింది. అయితే ఇప్పటికే సైన్యంలో చేరిన వారిని మాత్రం కొనసాగిస్తున్నట్లు వివరించింది.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. గతంతో పోలిస్తే పరిపాలనకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటూ షాకుల మీదు షాకులు ఇస్తున్నారు. ఓవైపు ఇతర దేశాలను అల్లాడిస్తూనే.. తన దేశ ప్రజలపై కూడా పలు ఆంక్షలు పెడుతున్నారు. తాజాగా తమ దేశ ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం విధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ మిలిటరీయే ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇకపై సైన్యంలోకి ట్రాన్స్‌జెండర్లను తీసుకోబోమని వివరించింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి సారి పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా ట్రాన్స్‌జెండర్లపై అనేక విషయాల్లో ఆంక్షలు విధించారు. ముఖ్యంగా 2015లో ట్రాన్స్‌జెండర్లను ఆర్మీలో చేరనీయకుండా నిషేధం విధించారు. కానీ అప్పటికే సైన్యంలో చేరిన వారిని కొనసాగించారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో నడుస్తూ.. పలువురి ఆగ్రహానికి కారణం అవుతున్నారు. ఇప్పటికే మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన ట్రంప్.. ఇప్పుడు తాజాగా ఆ దేశ సైన్యంలో ట్రాన్స్‌జెండర్లు చేరేందుకు వీల్లేదంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్మీ కూడా దీన్ని పాటించబోతున్నట్లు ప్రకటించింది.

ముఖ్యంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెటట్టి అమెరికా సైన్యం.. ట్రాన్స్‌జెండర్లు సైన్యంలో చేరడాన్ని అమెరికా ఆర్మీ విభాగం నిషేధించిందని వివరించింది. అలాగే ఇప్పటికే మిలిటరీలో చేరిన వారు ట్రాన్స్‌జెండర్లుగా మారేందుకు ఒప్పుకోమని.. లింగమార్పిడి శస్త్ర చికిత్సలకు అనుమతి ఇవ్వమని తేల్చి చెప్పింది. అయితే దీన్ని ఇప్పుడే అందుబాటులోకి తీసుకు వస్తున్నామని కూడా ప్రకటించింది.



అమెరికాకు సేవ చేయాలనుకునే ట్రాన్స్‌జెండర్లను తాము గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. కానీ తమను తాము ట్రాన్స్‌జెండర్లుగా భావించే వారి నియామకాలను మాత్రం ఆపేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సర్వీసుల్లో ఉన్న వాళ్లను మాత్రం అలాగే కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. పలువురు ఈ నిర్ణయానికి మద్దతు తెలుపుతుంటే మరికొందరు మాత్రం.. ఇది సరైన పద్ధతి కాదని చెబుతున్నారు. వాళ్లు కూడా మనుషులేనని.. దేశానికి సేవ చేసేందుకు ఆడ, మగ, ట్రాన్స్‌జెండర్ అనే తేడా చూపించొద్దని కామెంట్లు చేస్తున్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఓడిన కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన ఆప్, అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర బిందువుగా మారిన శీష్‌మహల్‌పై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం తాజాగా విచారణకు ఆదేశించింది. శీష్‌మహల్ పునరుద్ధణలో భారీగా అవకతవకలు జరిగాయని.. గతంలో బీజేపీ.. అధికార ఆప్‌పై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికారంలోకి బీజేపీ రాగా.. తాజాగా కేంద్రం విచారణకు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో గత కొన్ని నెలలుగా శీష్‌మహల్ వివాదం చెలరేగుతోంది. ఈ శీష్‌మహల్ విషయంలో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధం చెలరేగింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారిక నివాసం అయిన శీష్‌మహల్‌ను.. గతంలో అధికారంలో ఉన్న ఆప్ సర్కార్ పునరుద్ధరించింది. ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ ఉన్న సమయంలో.. ఈ శీష్‌మహల్ పునరుద్ధరణ పనులు జరిగాయి. అయితే ఇందులో ఆప్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని.. ఢిల్లీ బీజేపీతోపాటు ఆ పార్టీ హైకమాండ్ కూడా కేజ్రీవాల్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో ఆప్ ఓడిపోయి.. బీజేపీ అధికారంలోకి రాగా.. ఇంకా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా శీష్‌మహల్ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

కేంద్ర ప్రజా పనుల విభాగం నివేదిక సమర్పించిన తర్వాత ఫిబ్రవరి 13వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ శీష్‌మహల్‌పై సమగ్ర విచారణకు ఆదేశించింది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో ఉన్న ఈ శీష్‌మహల్.. 40 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఈ శీష్‌మహల్ బంగ్లా ఆధునీకరణ కోసం అప్పటి కేజ్రీవాల్ సర్కార్ నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వివరణాత్మక నివేదిక తయారు చేయాలని తాజాగా కేంద్రం



ఆదేశించింది. ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ పని చేసిన సమయంలో. సివిల్ లైన్స్‌లో ముఖ్యమంత్రి అధికారిక నివాసం ఉండేది. అయితే ఆ నివాసాన్నే గత కొన్ని నెలలుగా.. బీజేపీ శీష్‌మహల్‌గా పిలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అధికార నివాసాన్ని దాదాపు రూ.80 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాషాయ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి కూడా ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాభవం పాలై.. బీజేపీ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సహా మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా.. మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ వంటి కీలక ఆప్ నేతలు కూడా ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని పొందడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బగా మారింది. ఆప్ కీలక నేతల్లో మాజీ సీఎం ఆతిశీ ఒక్కరే గెలుపొందడం ఆ పార్టీకి కాస్త ఊరటలా మారింది. ఈనెల 19 లేదా 20వ తేదీల్లో ఢిల్లీకి కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు బీజేపీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బీజేపీ సీఎం ఈ శీష్‌మహల్‌కు దూరంగా ఉంటారని ఇప్పటికే ఆ పార్టీ ప్రకటించింది.



# పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే..

గతేడాది జూన్ 6వ తేదీన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు రోదసిలోకి వెళ్లారు. 8 రోజుల మిషన్‌లో భాగంగా.. బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే జూన్ 14నవ తేదీనే వీరు తిరిగి రావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వారు ఇంటికి తిరిగి వచ్చేందుకు కుదరలేదు. వాటిని ఎంతగా బాగు చేయాలని ప్రయత్నించినా అవన్నీ విఫలమయ్యాయి. ఇలా గత 8 నెలలుగా ఈ ఇద్దరు వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉంటున్నారు.

అయితే డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వీరిని భూమ్మీదకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు చెబుతూ.. వారిని త్వరగా ఇంటికి తీసుకురావాలని చెప్పగా.. ఆయన కూడా స్పేస్‌ఎక్స్‌కు చెందిన రాకెట్ ద్వారా వీరిని తీసుకురాబోతున్నట్లు తెలిపింది.

ముఖ్యంగా వచ్చే నెల అంటే మార్చి 19వ తేదీనే వీరిద్దరినీ వెనక్కి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు సైతం దీన్ని ధ్రువీకరించారు.

ఈక్రమంలోనే రోదసి నుంచే ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్లు చేశారు. ముఖ్యంగా బుచ్ విల్‌మోర్ మాట్లాడుతూ.. గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుందని చెప్పారు.

8 నెలల పాటు అక్కడే ఉండడం వల్ల గురుత్వాకర్షణ కల్గిన వాతావరణంలోకి రావాలంటే మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలానే సమయం పట్టవచ్చని అన్నారు. శరీరం అంతా భారమైన భావన కల్గుతుందని.. పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే అవుతుందని వెల్లడించారు.

# నరేందర్ రెడ్డికి టిఎస్ సిఎస్ టియుఎస్ సంపూర్ణ మద్దతు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి)



: కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎం.ఎల్.సి గా పోటీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం తెలియజేసింది. తెలంగాణ ఎస్.సి, ఎస్.టి , ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ... నరేందర్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ఎస్సి, ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులను వారి జనాభా ఆధారంగా ఎస్సి లకు 18 శాతం రిజర్వేషన్ పెంపునకు కృషి చేసి భర్తీ చేయిస్తానని, ఎస్టి లకు 10 శాతం ఉండేటట్లు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయిస్తానని, ఎస్సి, ఎస్టి నిరుద్యోగ యువకులకు వారి అర్హతలకు అనుగుణంగా ప్రతి పాత జిల్లా కేంద్రాలలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగాలు వచ్చేవరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకునేటట్లు కృషిచేస్తానని ఇచ్చిన హామి మేరకు వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిమల్ల చిట్టిబాబు మాట్లాడుతూ... నరేందర్ రెడ్డి తన ఎం.ఎల్.సి నిధులను ఎస్.సి, ఎస్.టి వర్గాల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని ఇచ్చిన హామి హర్షనీయమని వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డి విద్యాసంస్థలలో ఎంతో మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు అత్యున్నత విద్యను అభ్యసించి ఉన్నతంగా స్థిరపడ్డారని, ఒక విద్యావేత్త చట్ట సభలలో ఉంటే శుభసూచకమన్నారు. ఎస్.సి, ఎస్.టి వర్గాల ఉద్యోగులు, పట్టభద్రులు వుట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం సభ్యులు జి. శంకర్, బి. రాజు పాల్గొన్నారు.

# దళిత యువకుడికి న్యాయం చేయాలి



**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అంజనేయులు**

వీపనగండ్ల ఫిబ్రవరి 16 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో తమిళనాడులో దళిత యువకుడు బుల్లెట్ నడుపుతున్నాడు అని, అగ్రవర్ణాలకు చెందిన కొందరు యువకులు అతని రెండు చేతులను నరికి వేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ పాషా మాట్లాడుతూ దళిత యువకుడు డిగ్రీ చదువుతూ తాత్కాలికమైన ఉద్యోగం చేస్తూ తన సొంత డబ్బులతో ఇష్టంగా కొనుక్కున్న బుల్లెట్ ద్విచక్ర వాహనం పై వెళుతుండగా అగ్రకుల దుర అహంకారంతో పేద దళిత యువకుడి పై దాడి చేసి చేతులు నరికిన అగ్ర కుల యువకులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి జీవిత శిక్ష విధించాలని అన్నారు. ఇలాంటి కుల దురహంకార సంఘటనలు పునరావృతం కాకుండా పాలకులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యొక్క ప్రోద్బలం చూసుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దళితుల గిరిజనులపై, దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని మనువాద విష సంస్కృతి పునరావృతం చేసి అణగారిన పేదలను అణగదొక్కాలని మనువాదులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి శంకర్, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు భాను, రైతు సంఘం మండల నాయకులు ఖాజా హుస్సేన్, బోరెల్లి నరసింహ, కాటిక చిన్నయ్య, బోరెల్లి కృష్ణయ్య, బొల్లి పెంటయ్య, బోరెల్లి రాముడు, పులగూరి వీరస్వామి, చాంద్ పాషా తదితర యువకులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక పురోగతికి స్వదేశీ వస్తువులు కొనాలి

**సామాజిక, సమరత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జి.**

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :



భారతదేశం పై ఎన్నో దేశాలు దాడులు చేసి, మన సంస్కృతిని నాశనం చేసిన నిలదొక్కుకుని, నేడు ప్రపంచ దేశాలతో అన్నింట పోటీ పడుతుందని, స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళ్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని సామాజిక , సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జి. అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ జి. ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా జపాన్ దేశంపై అనుబాంబు దాడి జరిగినప్పుడు దేశం పూర్తిగా నాశనం అయిపోయిందని అందరూ అనుకున్న , కొద్ది సంవత్సరాల లోనే ఆ దేశం అన్ని రంగాల్లో అమెరికాతో పోటీ పడే స్థితికి వచ్చిందన్నారు. 250 ఏళ్లు భారతదేశ సంస్కృతిని, సంపదను దోచుకున్నారన్నారని, అయినా అన్నింటినీ తట్టుకొని నిలబడిందని, ఇది భారత దేశగొప్పతనమన్నారు. ప్రజల ఆలోచన విధానాల్లో మార్పు రావాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించు కుంటూ, కాపాడుకోవాలని, భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, స్వదేశీ అంటే విదేశానికి వ్యతిరేకం కాద న్నారు. ముఖ్యంగా మన దేశంలో తయారైన వస్తువులను మనమే కొనాలని, మన డబ్బు మన దేశంలోనే ఉండే లా చూసుకో వాలన్నారు. 1947 స్వాతంత్ర అనంతరం వేద దేశంగా ఉన్న భారతదేశం అమెరికా ఇచ్చే గోధుమలు తినే పరిస్థితుల్లో ఉండేదని , నేడు 75 సంవత్సరాల తర్వాత ఆర్థిక అభివృద్ధి సాధించి 102 దేశాలకు అన్నం పెడుతుందన్నారు. 1947 లో ప్రపంచంలో 168 ఆర్థిక ర్యాంకింగ్ తో ఉన్న దేశం నేడు 5 వ స్థానంతో దూసుకుపోతుందన్నారు. దేశం ఇంకా ఆర్థికంగా బలోపేతం కావాల ంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిం చాలన్నారు. సభాధ్యక్షులు, స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశం పరం వైభవ స్థితికి చేరుకోవ డానికి ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్కహరీష్ బాబు, ముత్యాల జగన్ రెడ్డి , వసంత్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ ఇనుకొండ బుచ్చిరెడ్డి, సప్తగిరి హై స్కూల్ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణకు న్యాంతబాద్ జనార్ధన్ మద్దతు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి న్యాంతబాద్ జనార్ధన్ నామినేషన్ వేయగా అది కొన్ని సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ కావడంతో ఆయన శనివారం కరీంనగర్‌లోని ఎన్నికల కార్యాలయంలో ప్రసన్న హరికృష్ణను కలిసి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలనే లక్ష్యంతో విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణకు తన మద్దతు ఇస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు.
ఈ ఎన్నికల వార్ వన్ సైడ్ కావాలని పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణ కు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్ట భద్రులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీ నామా చేసి ఈ ఎన్నికల్లో
మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయమ న్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# కుటుంబ సర్వేలో 16 నుండి 28 వరకు నమోదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనం సాక్షి)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు ఈ నెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత పొఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చును. లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు తెలియజేయవచ్చని,లేదా ప్రభుత్వ వెబ్ సైట్ %http:// seeepcsur-vey.cgg.gov.inనుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చని ఆ ప్రకటనలోm తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15 (జనంసాక్షి)

రోడ్డు ప్రమాదంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం రూ 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిఆర్పి నాయకులు అన్నారు. మెదక్ జిల్లాలోని చేగుంట మండలంలో పనిచేస్తున్నటు వంటి ఇద్దరు సిఆర్పిలు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించినందున రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ ఎదురుగా వారి చిత్రపటానికి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు దేవయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ 20 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా పేస్కేల్ అమలు
చేయాలన్నారు. సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి రమేష్, శ్రీనివాసు అతిపిన్న వయసులోనే మరణించడం జరిగిందన్నారు. వారికి భార్య పిల్లలు ఉన్నారని ఇరువురి మరణంతో వారి భార్యాపిల్లలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం ఉద్యోగులకు భద్రత కల్పించడంలో పే స్కేల్ ఇవ్వడంలో నిర్లక్ష్య ధోరణి వలన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాయకులు ఉపేందర్, ఖయ్యాం,వెంకట స్వామి, దేవరాజు,నరేందర్, శ్రీనివాస్, మల్లేశం ,తిరుపతి, జగిరి శ్రీనివాస్,చందన్ పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కామ్రేడ్ ధర్మ బిక్షం

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి**

అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి15 (జనంసాక్షి):



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు ప్రధాన చౌరస్తాలో కామ్రేడ్ ధర్మ బిక్షం 103వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కామ్రేడ్ ధర్మ బిక్షం మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా, రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు సేవలందించిన నిస్వార్థ ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని సుమారు ఆరు సంవత్సరాలపాటు కారాగార శిక్ష అనుభవించిన ధర్మ బిక్షం, నిజమైన విప్లవ వీరుడని, భూ పోరాటాలు నిర్వహించి 4,500 ఎకరాల సాగుభూమిని పేదలకు పంపిణీ చేసిన మహానేత అని కొనియాడారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, కార్మిక నాయకుడిగా ధర్మ బిక్షం ఎన్నో సేవలు అందించారని, పేద విద్యార్థుల వసతిగృహాల కోసం ఒక చేతితో బిక్షం తీసుకుని మరో చేతితో దానం చేసి "ధర్మ బిక్షం"గా ప్రసిద్ధి పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజిని రత్నాకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, మండల పార్టీ నాయకులు దాసరి ప్రసాద్, యాదగిరి, చందన, రవి, రమేష్ పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు బాధితులకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి



చారకొండ ఫిబ్రవరి 15(జనంసాక్షి)

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు ద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికీ ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు ద్వారా ఇండ్లు కోల్పోయిన బాధితులకు 50లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి 500 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అచ్చంపేట ఇంచార్జి పెర్ముల గోపాల్, సిపిఐ కల్వకుర్తి ఇంచార్జి పులిజాల పరశురాములు, సిపిఎం జిల్లా నాయకులు చింత ఆంజనేయలు, బాల్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (జనంసాక్షి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు, తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో శనివారము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమేత రలించాలని,వే బిల్,డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలాన్నారు. ప్రభుత్వ పథకాలు,ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని,ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# అక్రమ మొరం దందాను ఉపేక్షించే ప్రసక్తే లేదు

**ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్**

ఖానాపూర్ ఫిబ్రవరి 15 (జనంసాక్షి)



నియోజకవర్గ కేంద్రంలో కొనసాగుతున్న అక్రమ మొరం దందాను ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం సాయంత్రం మొరం తవ్వకాల ప్రాంతాన్ని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సారవంతమైన భూములను గోతులుగా తవ్వేసి విచక్షణారహితంగా విధ్వంసం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సంబంధిత అధికారులను వెంటనే స్పందించాలని ఇలాంటి మాఫియాను వెంటనే అరికట్టాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి సహజ వనరులు వినియోగించుకోవడానికి వీలులేదని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొరం తవ్వకాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు షౌకత్ పాషా, తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

వరంగల్ ప్రతినిధి: ఫిబ్రవరి15 (జనంసాక్షి)




వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి పరిశీలించారు. శనివారం ఏనుమాములో మార్కెట్లో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ పట్టభద్రులకు "బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్" కోర్సు

**జీసీసీలలో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా చొరవ**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు.**

**మహా ముత్తారం, ఫిబ్రవరి 15 (జనంసాక్షి)**

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ జీసీసీలకు హబ్ గా మారుతోందన్నారు. ప్రస్తుతం నగరంలో 355 జీసీసీలుండగా, 3 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా తమ జీసీసీలను ఇక్కడ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతుందన్నారు. బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం, ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బీఎఫ్ఎస్ఐ జీసీసీలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను తీర్చి దిద్దాలని సంకల్పించామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బీఎఫ్ఎస్ఐ – స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక ప్రోగ్రాం ను ప్రారంభించినట్లుగా చెప్పారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నెలల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్ మెంట్స్ పొందేలా సహకరిస్తామన్నారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని, కేవలం సర్టిఫికెట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకు ఒక్కసారి రూ. 5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులను ప్రత్యేక పరీక్షను నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. ఈ దఫా కోర్సుకు 1320 మంది బీటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వీరందరికి ఆదివారం గచ్చిబౌలీలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ) ప్రాంగణంలో పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. ఉద్యోగాలు కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్( yisu.in )ను తరచూ సందర్శించాలని కోరారు.

# కార్చిచ్చు.. రైతు కంటతడి



**గంగారం, ఫిబ్రవరి 15 (జనంసాక్షి)**

గంగారం మండలం మహాదేవుని గూడెం గ్రామంలో మొక్కజొన్న చేను అగ్నికి ఆహుతి అయినా ఘటన శనివారం జరిగింది. బాధిత రైతులు తెలిపిన వివరాలు మహాదేవునిగూడెం గ్రామానికి చెందిన రైతు కుంజ నరసయ్య తన పొలంలో మొక్కజొన్న పంట కంకుల కోసి చెలుకలో కుప్పలుగా ఉంచాడు. శనివారం తెల్లవారుజామున విసిన గాలులకు మంటలకు ఉవ్వెత్తున మొక్కజొన్న కుప్పలపై పడడంతో కాలిపోయాయి. దీంతో మంటలు చెలరేగి సుమారు రెండెకరాల 50 క్వింటాల మొక్కజొన్న కంకులు కాలిపోయాయి. చుట్టుపక్కల ఉన్న రైతులు గమనించి మంటలు ఆర్పిన ఫలితం లేకపోయే.. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# బాపునగర్‌లో ఆడపిల్ల అమ్మకం...?

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**గ్రామంలో జోరుగా కొనసాగుతున్న ప్రచారం**

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):**

పుట్టిన పది రోజులకే ఆడపిల్లను అమ్మకానికి పెట్టిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని బాపునగర్ గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన ఓ గిరిజన వ్యక్తికి గత కొద్ది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అతనికి కుమారుడు, కూతురు ఉన్నారు. భార్య ఇద్దరు పిల్లలు ఉండగా మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. రెండో వివాహం చేసుకున్నాడని తెలిశాక మొదటి భార్య తన పిల్లలతో కలిసి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. రెండో భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత పది రోజుల క్రితం ఆడపిల్ల జన్మించింది. నర్సంపేటలోని ఓ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకుని ఇంటికి తీసుకు వచ్చాడు. గత మూడు రోజుల క్రితం ఆడపిల్లను రూ.1 లక్షకు తమకు దగ్గరి వారికి అమ్మకం చేపట్టినట్లు గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ఇంటి వద్ద కూడా పుట్టిన పసిపాప కనిపించడం లేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా రెండో భార్యకు పుట్టిన చిన్న కుమారుడిని ఆ వ్యక్తి అమ్మకం చేపట్టడానికి ప్రయత్నించగా ఐసిడిఎస్ అధికారులకు సమాచారం తెలియడంతో పసిబాబును అమ్మకం చేసినట్లయితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పి అడ్డుకున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఐసిడిఎస్ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆడపిల్ల అమ్మకం నిజమా..! కాదా...!అని నిగ్గు తేల్చాలని గ్రామస్తులు, గిరిజనులు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లోని వంశీ నివాసాల్లో సోదాలు

**రాయదుర్గం పోలీసుల సహకారంతో తనిఖీలు**

**అమరావతి:**వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి పెద్దపీట

**మండలానికో సేవాలాల్ భవన్ ఏర్పాటుకు కృషి**

**గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్**

**గిరిజనులతో కలిసి స్టెప్పులేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

**పాలకుర్తి, ఫిబ్రవరి 15(జనంసాక్షి)**



గిరిజన తండాల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలోని సేవాలాల్ జయంతి సందర్భంగా రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా గిరిజనులు కోలాటాలు నృత్యాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సాంప్రదాయ దుస్తులు ధరించి అనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి యశస్వినిరెడ్డి గిరిజనులతో డ్యాన్స్ చేశారు. అనంతరం సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో 286 సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎటువంటి గ్రంధాలు, ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ జాతిలోని మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితోనే మార్గ దర్శకాలుగా వందల ఏళ్ల నుంచి ప్రత్యేక విధానంతో గిరిజనులు జీవిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని తండాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఏడాది తనను బారీ మెజారిటితో గెలిపించిన గిరిజనులు త్వరలోనే జరుగనున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆశీర్వదం చాలని కోరారు. నియోజకవర్గంలోని గిరిజనుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు, పాలకుర్తిలో రూ. 2 కోట్లతో గిరిజన భవనం నిర్మాణం జరుగుతుం దని, అదే విధంగా మండలానికో సేవాలాల్ భవన్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. పాలకుర్తిలో నిర్మించే గిరిజన భవనానికి స్లాపు వేసేందుకు ప్రతిపాదనలు పంపమన్నారు, మాట తప్పని వారు బంజారా జాతి బిడ్డలన్నారు, సేవాలాల్ మార్గంలోనే గిరిజనులు నడవాలని కోరారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు మాట అంటే తప్పరని, పోరాటంలో ముందుంటారని, నమ్మిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, సేవాలాల్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, నెహ్రూ నాయక్, పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, బాస్కర్, బ్లాక్ అధ్యకుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, రాజేష్ నాయక్, వాంకుడోత్ నరేందర్ పవర్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# రవాణా సేవల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి

**మంత్రి పొన్నంను కలిసిన ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్**

**ఏటూరునాగారం ఫిబ్రవరి 15, జనంసాక్షి :**



సచివాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా, ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ కలవడం జరిగింది.
నూతనంగా ఎంపికైన ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రవాణా సేవలో ప్రజలకు తలెత్తే సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని. ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని నూతనంగా నియమితులైన ఆర్టీఏ రాష్ట్ర సభ్యులకు సూచించారు. శనివారం రాష్ట్ర ఆర్టీఏ కమిటీ సభ్యులు వసంత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పార్కులు ఏర్పాటు చేయడం. వారానికి రెండుసార్లు పాఠశాలలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారికి రూ.5 వేలు పారితోషకం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కృషి చేయడం జరుగుతుందన్నారు. విమానాయన రంగంలో గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎయిర్ లైన్స్ సంస్థలు చరవచూపాలని అన్నారు. యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి విమానాయాన రంగంలో అవకాశాలు కల్పించేందుకు అనువైన అంశాలపై ఎయిర్ లైన్స్, హెచ్ఆర్ బృందాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆర్టీఏ రాష్ట్ర కమిటీ సభ్యులు చర్చించడం జరిగిందన్నారు. ములుగులో ఆర్టీవో కార్యాలయానికి ప్రభుత్వ భూమి కేటాయించి ఆర్టీవో కార్యాలయ నిర్మాణం చేపట్టడానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరడం జరిగిందన్నారు. రోడ్డు రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం చేపట్టుటకు నిధులు కేటాయించి బస్ సర్వీసులను నిరంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం కృషి చేస్తామన్నారు.

# పిఎం శ్రీ నిధులతో పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



పిఎం శ్రీ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో సదుపాయాలు కల్పన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులతో పిఎం శ్రీ నిధుల వినియోగం, సమగ్ర శిక్షా నిధుల ఖర్చులు, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హర్, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల, కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్ డబ్ల్యూఆర్ఈఎస్ చిట్యాల, టిఎస్ ఎంఎస్ ఘన్‌పూర్, ఎంపిపిఎస్ యమన్‌పల్లి పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. పిఎం శ్రీలో ఎంపిక చేసిన ఎనిమిది పాఠశాలలకు 73,76,640 రూపాయల నిధులు మంజూరు కాగా ఇప్పటి వరకు 49,29,356 రూపాయలు ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో మంజూరు చేసిన నిధులు వినియోగం అయితేనే రెండో విడత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. పిఎం శ్రీ నిధుల పర్యవేక్షణకు ఎంఈఓలు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. డిఎస్సి 2008 లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో 43 మంది ఉన్నారని, వారందరి విద్యార్హతలు పరిశీలించి, ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ చాంబర్లో పిసిపి ఎన్ డిటి డిస్టిక్ లెవెల్ అడ్వైజరి కమిటీ మీటింగ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి సాంబశివరావు గారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని వాటిని నిర్వహించిన వారు ప్రోత్సహించిన వారు ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అట్టి స్కానింగ్ సెంటర్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతీ నెల 5వ తేదీ ఫామ్ ఎఫ్ నివేదికలను సమర్పించాలి అని అన్నారు. స్కానింగ్ కేంద్రాలలో ఎవరైనా రేడియోలోజిస్ట్ / గైనకాలజిస్టు మారిన క్రమములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారికి సమాచారం అందించాలి అని సూచించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు నిర్వహించాలి అని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ , డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ అర్చన మాత శిశు సంరక్షణ అధికారి, అభ్యుదయ సేవాసమితి అధ్యక్షులు మండల పరిషరాములు, డిపి హెచ్ ఎన్ ఓ జ్ఞానసుందరి మరియు ఎల్డి కంప్యూటర్ నాగరాజు పాల్గొన్నారు.

# నేడు ఇస్లామిక్ బహిరంగ సభ

**ఖమ్మం (జనంసాక్షి)**



ఇదారా తాలీముల్ ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గం.కు నగర శివారు గొల్లగూడెంలోని మదర్సా లో గొప్ప ఇస్లామిక్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ తెలిపారు. ట్రస్ట్ 8 వార్షికోత్సవ సందర్భంగా జరిగే సభలో.. ఖురాన్ మీ నుండి ఏమి కోరుకుంటుంది.. అనే అంశంపై ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొన్నారు. ఆయనతో పాటు తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తమ మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 11 మంది విద్యార్థులకు అతిధుల చేత సన్మానం ఉంటుం దన్నారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ కోరారు.

# పత్తి రైతులు ఆందోళన చెందవద్దు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**

**3 రోజుల్లో కొనుగోలు ప్రారంభం అవుతాయి**

**సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు**



పత్తి రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మరో మూడు రోజుల్లో పత్తి కొనుగోలు ప్రారంభం అవుతాయని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోఎమ్మెల్యే హరీష్ బాబు ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా సాంకేతిక సమస్య( సర్వర్ల ఇబ్బందుల) కారణంగా పత్తి కొనుగోలు నిలిచిపోయినట్లు తెలిపారు. రైతులు మహారాష్ట్ర, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. గత మూడు రోజులుగా జిల్లాలోని జిన్నింగు మిల్లుల్లో పత్తి కొనుగోలు నిలిచిపోయి, రైతులు ఆందోళన చేస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యే పత్తి కొనుగోలు జరిగేలా చర్యలకు ఉపక్రమించారు. సిసిఐ అధికారులతో మాట్లాడినట్లు, త్వరలోనే పత్తి కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు మీడియాకు తెలిపారు.

# డిఎస్సి అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు



జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రమేష్

**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 15(జనంసాక్షి ):**

డీఎస్సీ 2008 ద్వారా గుర్తించబడి జిల్లాకు కేటాయించబడిన 33 మంది అభ్యర్థులకు కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా ఈరోజు జిల్లా కేంద్రంలోని కౌన్సిలింగ్ లో పాఠశాలను కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రమేష్ తెలిపారు. అపాయింట్ ఆర్డర్ పొందిన వారు సోమవారం రోజు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి దగ్గర రిపోర్ట్ చేసి, వంద
రూపాయల బాండ్ పేపరుతో పాటు మీ సర్టిఫికెట్ జీరాక్స్ కాపీలను అందచేసి జాయినింగ్ ఆర్డర్ పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ సిబ్బంది రవికుమార్, యాదగిరి, మల్లికార్జున్ శ్రీధర్, నూరొద్దీన్ , మెరుగురామరాజు , కిరణ్ జిల్లా ఉపాధ్యాయ సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
16 ఫిబ్రవరి 2025

# 42 లక్షల మందికి బోర్డు పరీక్షలు

- భారత్ సహా 27 దేశాల్లో షురూ..

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశవ్యాప్తంగా 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లిష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు. కాగా ఇప్పటికే సీబీఎస్సీప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా.. ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.

## సీఎం ఆలోచనలకు అనుగుణంగా

# కొత్త మెట్రో రైల్ కారిడార్లు

- మార్చికల్లా డీపీఆర్‌లు సిద్ధం
- అంతర్జాతీయ నగరంగా మారనున్న హైదరాబాద్
- ఐజీబీసి గ్రీన్ క్రూసేడర్లకు నమోదు పత్రాలు అందజేసిన మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి





**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** హైదరాబాద్ ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షను నెరవేర్చేదిశగా మెట్రో రైల్ విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నట్టు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. పర్యావరణ హితంగా హైదరాబాద్ ఉండాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు . ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025 లో భాగంగా జరిగిన గ్రీన్ క్రూసేడర్స్ కార్యక్రమంలో ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్, శామీర్ పేట్, ఫ్యూచర్ సిటీ మార్గాల్లో రాబోయే మెట్రో కారిడార్లకు సంబంధించి డీపీఆర్ మార్చి నెలకల్లా సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. కొత్త మెట్రో మార్గాలు హైదరాబాద్ రూపురేఖలనే మార్చి వేస్తాయన్నారు. హైదరాబాద్ లో పలు ప్రాజెక్టులు హరితమయంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఐజీబీసిలలో గ్రీన్ క్రూసేడర్స్ గా నమోదు చేసుకున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలకు నమోదు పాత్రలను అందజేశారు. డెవలపర్ లు, బిల్డర్ లు, కార్పొరేట్ లు, వివిధ ప్రాజెక్ట్ యజమానులు తమ ప్రాజెక్టులను ఐజీబీసి సిస్టమ్‌ల క్రింద నమోదు చేసుకొని గ్రీన్ హైదరాబాద్ దిశగా భాగస్వామ్యం అవుతున్నట్టు ప్రకటించాయి. ఈ కార్యక్ర మంలో ఐజీబీసి నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి, హైదరా బాద్ చైర్మన్ జి శ్రీనివాస మూర్తి, క్రెడాయ్ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ వి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

- బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా?
- గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా?
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



**ఖమ్మం, ఫిబ్రవరి15 (జనంసాక్షి) :** రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటాము, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# దీపాదాస్ మున్షి నిబద్ధత, క్రమశిక్షణ గల నాయకురాలు

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ గా పని చేసిన దీపాదాస్ మున్షి నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ గల నాయకురాలు అని ఆమె పార్టీని బలోపేతం చేయడంలో ఎంతో కృషి చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కొన్ని దినపత్రికలు, ప్రసార మాధ్యమాలలో దీపాదాస్ మున్షి పార్టీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేసారని ప్రచారం చేస్తున్నారని ఇది అవాస్తవమని ఆయన అన్నారు. దీపాదాస్ మున్షి కేరళ ఏఐసీసీ ఇంచార్జ్ గా ఉంటూ తెలంగాణ లో ఏడాది కాలం పాటు అదనపు బాధ్యతలు నిర్వహించారని, ఏఐసీసీ కొన్ని రాష్ట్రాల ఇంచార్జ్ లను, సంస్థాగత మార్పులను చేస్తూ అందులో భాగంగా తెలంగాణ కు పూర్తి బాధ్యతలతో మీనాక్షి నటరాజన్ ను నియమించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి కేరళలో పూర్తి బాధ్యతలతో పనిచేయాల్సి ఉన్నందున ఇక్కడ కొత్త నియామకం జరిగిందే తప్ప ఎలాంటి చర్యలు కావని అన్నారు. దీపాదాస్ మున్షి ప్రియరంజన్ దాస్ మున్షి సతిమణిగా, పెద్ద రాజకీయ కుటుంబ నేపథ్యం, నీతి, నిజాయితీగా పని చేసిన చరిత్ర ఉందని, పార్టీ ని క్రమశిక్షణగా, సంస్థాగతంగా బలోపేతం చేసారని అన్నారు. ఆమెపై వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాంటి నిరాదర వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

## ఆడపిల్ల అమ్మకం?

- ఆలస్యంగా వెలుగులోకి..

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15 (జనం సాక్షి):** పుట్టిన పది రోజులకే ఆడపిల్లను అమ్మకానికి పెట్టిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని బాపునగర్ గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... స్థానికుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన ఓ గిరిజన వ్యక్తికి గత కొద్ది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అతనికి కుమారుడు, కూతురు ఉన్నారు. భార్య ఇద్దరు పిల్లలు ఉండగా మరో మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. రెండో వివాహం చేసుకున్నాడని తెలిశాక మొదటి భార్య తన పిల్లలతో కలిసి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. రెండో భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొద్ది రోజుల క్రితం ఆడపిల్ల జన్మించింది. నర్సంపేటలోని ఓ ఆసుపత్రిలో తన భార్యను డెలివరీ చేయించుకుని ఇంటికి తీసుకు వచ్చాడు. గత మూడు రోజుల క్రితం ఆడపిల్లను రూ.1 లక్షకు తమకు దగ్గరి వారికి అమ్మకం చేపట్టినట్లు గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ఇంటి వద్ద కూడా పుట్టిన పసిపాప కనిపించడం లేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** సికింద్రాబాద్‌లో గంజాయి కలకలం రేపుతోంది. 15 కేజీల గంజాయిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఒరిస్సా నుండి సికింద్రాబాద్ మీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్ మాటు వేసి పట్టుకున్నారు. ఉత్తర్?ప్రదేశ్ నుండి ఒరిస్సా వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు కేటుగాడు. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా కొనుగోలు చేసిన గంజాయితో ఒరిస్సా నుండి సికింద్రాబాద్ చేరుకుంటున్నాడు. యూపీ నుండి తన స్నేహితుడిని పిలిపించి గంజాయి అప్పగిస్తున్నాడు. తను కాకుండా తన స్నేహితుడితో గంజాయి స్మగ్లింగ్ చేయిస్తున్నాడు. ఈ గ్యాంగ్ యూపీలో గంజాయి విక్రయిస్తుంది. అయితే.. సికింద్రాబాద్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఈ గ్యాంగ్ ఆట కట్టించింది. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉంటే.. ఐదురోజుల క్రితం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ పరిధిలో భారీగా గంజాయి పట్టుకున్నారు పోలీసులు. కారులో దాదాపు 10 కిలోల గంజాయిని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. అనంతరం పట్టుబడిన గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఇద్దరు హైదరాబాద్ లో ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఆంధ్ర నుంచి హైదరాబాద్ కి గంజాయి అక్రమరవాణా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

- భూమ్మీదకు వచ్చిన తరవాత అనేక ఆరోగ్య సమస్యలు
- వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్



**న్యూయార్క్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి ఉంటుంది. వారి దేహం సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తేలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.

# జనార్దన్‌రావు హత్య కేసులో కొనసాగుతున్న విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (జనంసాక్షి) :** పారిశ్రామికవేత్త వెలమాటి చంద్రశేఖర్ జనార్దన్ రావు హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న కీర్తి తేజను రెండో రోజు పంజాగుట్ట పోలీసులు విచారిస్తున్నారు. తాత జనార్దన్ రావును 72 సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు నిందితుడు. మొదటిరోజు విచారణలో భాగంగా పోలీసులకు కీర్తి తేజ సహకరించలేదని తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై పోలీసులు ఎంత ప్రశ్నించినా నోరు మెదపలేదని సమాచారం. ఈరోజు ఘటనాస్థలికి తీసుకుని వెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండో రోజు విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగు చూసే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు విచారణలో కీర్తి తేజ పోలీసులకు సహకరించకపోవడం, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. హత్యకు దారి తీసిన పరిస్థితులపై కీర్తి తేజ నోరువిప్పని పరిస్థితి. ఎక్కడైతే తాత జనార్దన్ రావును అతికిరాతకంగా దాదాపు 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడో ఆ ప్రాంతంలో నిందితుడు కీర్తి తేజను తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉంది. అయితే అమెరికాలో ఉన్న సమయంలో కీర్తి తేజ డ్రగ్స్‌కు బానిసయ్యారని, హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తల్లి డిఅడిక్షన్ సెంటర్‌కు తీసుకెళ్లి అతడికి కౌన్సిలింగ్ ఇప్పించినప్పటికీ తీరు మారలేదు. అయితే ఇక్కడ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడా, మద్యం మత్తులో కిరాతకానికి ఒడిగట్టాడా అనే అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు పోలీసులు. ఇప్పటికే కీర్తి తేజకు సంబంధించిన కుటుంబసభ్యుల స్టేట్‌మెంట్‌లను కూడా రికార్డు చేశారు. వారిచ్చిన ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. శనివారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ తర్వాత మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్దన్ రావు.. సొంత మనవడి చేతిలోనే అతి దారుణంగా హత్యకు గురవడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. వెల్జాన్ గ్రూపు సంస్థల అధినేత అయిన జనార్దన్ రావును మనవడు కీర్తి తేజ దారుణంగా 72సార్లు కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆస్తి గొడవల కారణంగానే హత్య జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల కంపెనీలో డైరెక్టర్ పోస్టును ఓ మనవడికి ఇచ్చారు జనార్దన్. తనకు కూడా డైరెక్టర్ పోస్టు కావాలని కీర్తితేజ పట్టుబట్టగా అందుకు ఆయన నిరాకరించాడు. కీర్తి తేజ ఉన్న చెడు వ్యసనాల కారణంగా డైరెక్టర్ పోస్టు ఇచ్చేందుకు జనార్దన్ రావు అంగకీరించలేదు. దీంతో కోపంతో రగిలిపోయిన కీర్తి తేజ తాత అని చూడకుండా జనార్దన్ రావు కత్తితో దాదాపు 72 సార్లు పొడిచాడు.. అంతేకాకుండా అడ్డుగా వచ్చిన తల్లిపై కూడా 12సార్లు కత్తితో దాడి చేశాడు. వెంటనే కుటుంబసభ్యులు అక్కడకు చేరుకుని అప్పటికే తీవ్రంగా గాయపడిన జనార్దన్ రావు మృతిచెందగా.. గాయాలపాలైన తల్లిని ఆస్పత్రికి తరలించారు కుటుంబసభ్యులు. హత్య అనంతరం పారిపోయిన కీర్తి తేజను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# గిరిజన జాతి కోసం త్యాగం చేసిన సేవాలాల్

- ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి15 (జనంసాక్షి) :** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రీడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్టు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్టు తెలిపారు.కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గణేష్, కిషన్ పవర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370